నమస్తే తెలంగాణ
వికారాబాద్

వాతావరణం
గరిష్ఠం 29.3⁰
కనిష్ఠం 13.8⁰

గురువారం 4, జనవరి 2018 | ntnews.com | ntvikarabad.com | పేజీలు : 16

అన్నివర్గాలకు సమ న్యాయం

- ప్రజా సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి
- రాష్ట్రాభివృద్ధికి ఎన్నో అద్భుత పథకాలు
- నిజాం కాలంలోనూ లేనివి సైతం అమలు
- మైనారిటీల అభ్యున్నతిపై ప్రత్యేక శ్రద్ధ
- ఉర్దూ భాషాభివృద్ధికి పాఠశాలలు ఏర్పాటు
- మసీదులు, శ్మశాన వాటికల పునరుద్ధరణకు సర్కార్ నిధులు
- షాదీముబారక్, రంజాన్‌కు బట్టల పంపిణీతో కేసీఆర్‌కు రుణపడిన మైనారిటీలు
- డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, రవాణాశాఖ మంత్రి మహేందర్‌రెడ్డి
- కొడంగల్‌లో నిర్వహించిన సమావేశంలో ఇమాం, మౌజంలకు గౌరవ వేతనాల చెక్కుల అందజేత

9



కొడంగల్‌లో నిర్వహించిన సమావేశంలో ఇమాం, మౌజలకు గౌరవ వేతన చెక్కులను అందిస్తున్న డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, రవాణాశాఖ మంత్రి మహేందర్‌రెడ్డి

నిజాంకాలంలో కూడా మైనారిటీల అభివృద్ధి అంతగా జరగలేదని, అంతకంటే పదిరెట్లు ముస్లింల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ పాటుపడుతున్నట్లు ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ, రవాణాశాఖ మంత్రి పి. మహేందర్‌రెడ్డిలు అన్నారు. కాంగ్రెస్, టీడీపీ 40 ఏండ్ల పాలనలో తెలంగాణను ఏ విధంగా కొల్లగొట్టాలనే పన్నాగాన్నే పన్నారని, ఏనాడూ ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని వారు విమర్శించారు. ప్రత్యేక రాష్ట్రం సాధించాక సీఎం కేసీఆర్ అన్ని వర్గాలకు సమన్యాయం పాటిస్తూ సంక్షేమానికి ఎన్నో అద్భుత పథకాలను అమలు చేస్తూ ప్రజాభిమానం చూరగొంటున్నట్లు అన్నారు. తెలంగాణను దేశవ్యాప్తంగా అనుసరించే స్థాయికి తీసుకురావడం కేవలం సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమైందని బుధవారం కొడంగల్ పట్టణంలోని కేఎస్‌వీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఇమాం, మౌజంలకు గౌరవ వేతనాల చెక్కులను వారు పంపిణీ చేసి మాట్లాడారు.

- కొడంగల్, నమస్తే తెలంగాణ

విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి

- లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగితే అన్నీ విజయాలే..
- వికారాబాద్ ఎమ్మెల్యే బి.సంజీవరావు
- ఘనంగా జిల్లాస్థాయి యువజనోత్సవ సాంస్కృతిక పోటీలు
- ఆకట్టుకున్న వివిధ కళారూపాల ప్రదర్శనలు

8




వికారాబాద్ పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి యువజనోత్సవాల సాంస్కృతిక పోటీల్లో ఒగ్గు కళాకారుల ప్రదర్శన

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రిబాయి పూలే జయంతిని బుధవారం జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటాలకు పూలమాలలు వేసి, బాలికల విద్య కోసం పూలే చేసిన కృషిని పలువురు కొనియాడారు. అంతేకాకుండా ఆమె పుట్టిన రోజును జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహిస్తుండడంతో వివిధ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు.

లోపలి పేజీల్లో..


పరిగిలోని మండల పరిషత్ కార్యాలయంలో మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

గ్రంథాలయాలకు మరమ్మతులు చేయిస్తాం

విజ్ఞానానికి నిలయం గ్రంథాలయాలు

విద్యార్థులకు అందుబాటులో పుస్తకాలు

అందరూ పుస్తక పఠనం చేయాలి

మర్పల్లిలో త్వరలో ఐటిఐ ఏర్పాటు

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొండల్‌రెడ్డి

మర్పల్లి : వికారాబాద్ జిల్లాలో శిథిలావస్థకు చేరిన గ్రంథాలయాలకు మరమ్మతులు చేయించి అందుబాటులోకి తీసుకవస్తానని వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొండల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రలో శిథిలాస్థకు చేరిన గ్రంథాలయాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొండల్‌రెడ్డి మాట్లాడుతూ... జిల్లాలో నెలకు మూడు మండలాల్లోని గ్రంథాలయాలను పరిశీలించడం జరుగుతుందని గ్రంథాలయంలో నెలకొన్న సమస్యలను ముందుగా గుర్తించి వాటికి మరమ్మతులు చేయించి అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని, దీంతో పాఠకులకు ఏలాం టి ఇబ్బందులు ఉండవన్నారు. ముందుగా మర్పల్లి మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని అధికారులతో పరిశీలించి అనంతరం గ్రంథాలయాన్ని తొలగించడం జరుగుతుందని, లేకుంటే మరమ్మతులు చేయించడం జరుగుతుందన్నారు. గ్రంథాలయానికి వచ్చే పాఠకులకు తాగు నీరు లేక ఇబ్బందులు పడుతున్నారని, గ్రంథాలయంలో నీటి సౌకర్యం ఏర్పాటు చేయడంతో పాటు గేటు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వానికి నివేదికలు పంపించడం జరుగుతుందన్నారు. గ్రంథాలయాలు శిథిలావస్థకు చేరినా గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యంగా గ్రంథాలయాలు దేవాలయాలుగా ఉండాలనే ముఖ్య ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కోట్లాది రూపాయల నిధులు మం జూరు చేయడంతో ప్రతి మండలంలో గ్రంథాలయాలు నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. నవాబుపేటలో గ్రంథాలయ నిర్మాణానికి జిల్లా పరిషత్ నుండి రూ.10 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడంతో అక్కడ పనులు జరుగుతున్నాయన్నారు. మండల కేంద్రంలో ఐటిఐ కేంద్రం ఏర్పాటు కోసం, పాత ఎంపీడీవో కార్యాలయానికి ఎమ్మెల్సీ నిధుల నుండి 5 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని వికారాబాద్‌లో ఐటిఐ కేంద్రాన్ని త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో నాలుగు వేల జనాభా ఉన్న గ్రామాల్లో తప్పని సరిగా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం జరగుతుందన్నారు. విద్యార్థులు, యువకులు తప్పని సరిగా ఉదయం, సాయంత్రం గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను తప్పని సరిగా చదువుకోవాలన్నారు. ఏస్‌కేఆర్ సంస్థ ఆధ్వర్యంలో వికారాబాద్‌లో గ్రూప్ 2 పరీక్షల కోసం ఉచితంగా విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, అందుకు గ్రామీణ ప్రాంతాల్లో డిగ్రీ చదువుకున్న విద్యార్థులు తప్పని సరిగా ఉచిత శిక్షణ తరగతులకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఇప్పటి వరకు 200 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. అనంతరం సహకార సంఘం బ్యాంక్ చైర్మన్ ప్రభాకర్‌గుప్తా, మొదటి సారిగా వచ్చిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు సన్మానం చేశారు. విద్యార్థులు పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరగా.. సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు రామేశ్వర్, మండల ఉపాధ్యక్షుడు అంజయ్యగౌడ్, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సురేశ్‌కుమార్, అశోక్, రవీందర్‌రెడ్డి, ఆగమయ్య, నాయబ్‌గౌడ్, మశ్చేందర్, పాండురంగారెడ్డి, యాదవరెడ్డి, ఖాజా, టీఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు యాదయ్య, జాఫర్, అనంత్‌రెడ్డి, బాల్‌రెడ్డి, ధరంసింగ్, మజర్, రాములు, రాజిరెడ్డి, మొహన్ నాయక్ పాల్గొన్నారు.



కొండల్‌రెడ్డిని సన్మానిస్తున్న సహకార సంఘం చైర్మన్ ప్రభాకర్ గుప్తా

సైన్స్‌ఫేర్‌లతో విద్యార్థుల మేధాశక్తిని గుర్తించవచ్చు



రాష్ట్ర స్థాయి సైన్స్ ఫేర్‌లో ప్రతిభను కనబర్చిన శశివర్ధన్‌రెడ్డిని అభినందిస్తున్న జిల్లా విద్యాధికారి రేణుకాదేవి

వికారాబాద్, కలెక్టరేట్ : విద్యార్థుల్లో ఉన్న మేధాశక్తిని వెలికి తీసి వారిని ప్రోత్సహించేలా చేయాలని జిల్లా విద్యాధికారి రేణుకాదేవి అన్నారు. బుధవారం జిల్లా విద్యాధికారి కార్యాలయంలో రాష్ట్ర స్థాయి సైన్స్ ఫేర్‌లో వేస్టుమేనేజ్‌మెంట్ ఎగ్జిబిట్‌పై మొదటి స్థానం సాధించిన పులుసుమామిడి గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థి శశివర్ధన్‌రెడ్డి జిల్లా సైన్స్ అధికారి విశ్వేశ్వర్‌తో కలిసి డీఈవోను కలిశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రేణుకాదేవి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో మంచి ప్రతిభను కనబర్చి, వరంగల్‌లో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్‌కు రాష్ట్ర స్థాయికి ఎన్నికై రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించి జిల్లాకు పేరు ప్రతిష్ఠలు తేవడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. ప్రతి విద్యార్థి ప్రయోగాల ద్వారా మంచి ప్రతిభను కనబరిచి భావి శాస్త్రవేత్తలుగా తయారు కావాలని సూచించారు. ఉపాధ్యాయులు కూడా ప్రతి ఒక్క విద్యార్థి ప్రతిభను గుర్తించి వారి అభిరుచికి అనుగుణంగా ప్రోత్సహించి ప్రతిభావంతులుగా తయారు చేయాలన్నారు. విద్యార్థులను తీర్చిదిద్దినప్పుడే భావి శాస్త్రవేత్తలుగా ఉన్నత స్థానాలను సాధిస్తారని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభను కనబర్చిన శశివర్ధన్‌రెడ్డికి స్కూల్ ఎడ్యుకేషన్ ఆఫ్ డైరెక్టర్ శేషకుమారి, వరంగల్ కలెక్టర్ ఆమ్రపాలి చేతుల మీదుగా సర్టిఫికెట్, మెమొంటును అందుకోవడం ఎంతో గర్వించ దగ్గ విషయమన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి శ్రద్ధగా చదువుకుని వారి అభిరుచి రంగాలపై దృష్టి సారించి మంచి స్థానాలు సాధించాలని సూచించారు. ఇలాంటి విద్యార్థులకు మునుముందు మంచి భవిష్యత్ ఉంటుందని తెలిపారు.

మహిళలు స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలి



న్యాక్ ఇన్‌చార్జి ప్రసాద్‌కు జ్ఞాపికను అందజేస్తున్న మహిళలు

వికారాబాద్ రూరల్: మహిళలు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత కుట్టుమిషన్‌ను నేర్చుకుని స్వయం ఉపాధిని పొందాలని న్యాక్ సంస్థ ఇన్‌చార్జి ప్రసాద్ అన్నారు. బుధవారం వికారాబాద్ పట్టణంలోని పాత మహిళ పోలీస్ స్టేషన్ అవరణలో గత మూడు నెలలుగా మహిళలకు ఉచితంగా నడుస్తున్న కుట్టుమిషన్ శిక్షణ కేంద్రంలో ఆయన ముగింపు సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ.. ప్రతి మూడు నెలలకు ఓసారి నిరుద్యోగ మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్ నేర్పించి కుట్టుమిషన్ కూడ అందజేస్తున్నామన్నారు. ఇప్పటివరకు రెండు బ్యాచ్‌లు పూర్తి చేసుకున్నారని, ప్రస్తుతం మరో బ్యాచ్ పూర్తి కావస్తుందన్నారు. త్వరలో మళ్లీ వంటింటికే పరిమితమైన నిరుద్యోగ మహిళలకోసం నాల్గొవ బ్యాచ్ కుట్టుమిషన్ ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు తమ న్యాక్ సంస్థలో నేర్చుకున్న మహిళలు ఖాలీగా ఉండకుండా తమ స్వంత కాళ్లపై నిలబడి ఉపాధిని పొందాలని ఆయన తెలిపారు. కుట్టుమిషన్ శిక్షణను ఇచ్చేందుకు నిష్ణాతులైన శిక్షకురాలిని నియమించామని తెలిపారు. మహిళలు నేర్చుకున్న పనిని వదిలివేయకుండా చిన్న దుకాణం పెట్టుకుని అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు. నిరుద్యోగ మహిళలకు సేవలు అందించి ఉపాధి చూపడమే తమ న్యాక్ ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు. మహిళలు కుట్టుమిషన్‌తో ఆగకుండా మరిన్ని నైపుణ్యమైన పనులను నేర్చుకుని ముందుకు సాగాలని ఆయన తెలిపారు. మగవారికి తాపీ మేస్త్రి, ఎలక్ట్రీషన్, మొదలగునవి ఉన్నాయన్నారు. ఈ శిక్షణలో చేరాలంటే కార్మికశాఖ నుండి గుర్తింపు పొందిన లేబర్ కార్డు కల్గి ఉండాలన్నారు. శిక్షణ సమయంలో ఉచిత భోజనం, వసతి సదుపాయం, ఉపకార వేతనాలు కూడ ఇస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పావని, శిల్ప, లావణ్య, జ్యోతి, రమాదేవి, విజయలక్ష్మి, సంధ్య, అశ్విని, సావిత్రి, పావని, స్వాతి, వసంత, స్వరూప, అరుందతి, మల్లమ్మ పాల్గొన్నారు. అంతకు ముందు శిక్షణ పొందిన వారు న్యాక్ ఇన్‌చార్జి ప్రసాద్,శిక్షకురాలికి జ్ఞాపికలను అందజేశారు.

ఈ నెల 15లోగా రేషన్ సరుకులు తీసుకెళ్లాలి

జిల్లా పౌరసరఫరాల అధికారి పద్మజ

వికారాబాద్, కలెక్టరేట్ : ఆహార భద్రత కార్డు లబ్ధిదారులందరికీ జనవరి 2018 మాసంకు రేషన్ సరుకులను కేటాయించడం జరిగిందని జిల్లా పౌరసరఫరాల అధికారి పద్మజ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రేషన్ సరుకులను లబ్ధిదారులందరు జనవరి 15లోగా తీసుకోవాలని సూచించారు. రేషన్ డీలర్లు ఈ నెల 15 వరకు రేషన్ సరుకులను పంపిణీ చేయాల్సిందిగా ఆదేశించారు. ఈ సరుకుల పంపిణీ పూర్తి అయ్యే వరకు చౌక ధరల దుకాణాదారులు వారి దుకాణాలను ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, తిరిగి సాయంత్రం 4 గంటల నుంచి తెరిచి ఉంచవలసినదిగా ఆదేశిస్తున్నట్లు తెలిపారు. గోదాంల నుంచి సరుకులు వచ్చే వరకు డీలర్ల వద్ద ఉన్న సరుకుల నిలువలతో పంపిణీ చేయవలసిందిగా సూచించారు. ఎవరైన అర్హత ఉన్న లబ్ధిదారులకు సక్రమంగా రేషన్ సరుకులు ఇవ్వని దుకాణాదారుడిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు. అందరు దుకాణ దారులు తమ దుకాణాల ముందు కచ్చితంగా సరుకుల వివరాలను నోటీస్ బోర్డుపై ఉంచవలెనన్నారు. ఆఖరి తేదీ వివరాలను తెలుపు బోర్డులను ప్రదర్శించాలన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన సదస్సు

జిల్లా సంక్షేమ శాఖ అధికారి పుష్పలత

వికారాబాద్, కలెక్టరేట్ : మహిళా చట్టాలపై నేడు,రేపు రెండు రోజుల అవగాహన కార్యక్రమాన్ని తెలంగాణ స్టేట్ కమిషన్ హ్యూమెన్ ఆర్గనైజింగ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి పుష్పలత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ స్టేట్ హ్యూమెన్ కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ త్రిపుర వెంకటరత్నం ప్రారంభిస్తారని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమం వికారాబాద్ అంబేద్కర్ భవన్‌లో ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి శాసన సభ్యులు హాజరు కానున్నట్లు తెలిపారు.

ఎస్సీలకు భూ పంపిణికి 69 ఎకరాలు కొనుగోలు

ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబుమోజిద్

బషీరాబాద్: జిల్లాలో ఎస్సీ రైతులకు భూమి పంపిణీ చేసేందుకు గాను ఇప్పటి వరకు 69.32 ఎకరాల వ్యవసాయ భూమిని కొనుగోలు చేసినట్లు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబుమోజిద్ తెలిపారు. బుధవారం బషీరాబాద్ మండల పర్యటనకు వచ్చిన సందర్భంగా విలేకర్లతో మాట్లాడారు. మండలంలో ఈ ఏడాది 127 మంది ఎస్సీ రైతులకు భూ పంపిణీ చేసేందుకు 381 ఎకరాలు కొనుగోలు చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. అందుకు గాను రూ. 27.67 కోట్ల నిధులను వ్యయం చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే మంతన్‌గౌడ్, ఎక్మాయి గ్రామాల రైతులకు పంపిణీ చేయడానికి 15 ఎకరాల భూమిని కొని రిజిష్టర్ చేసుకున్నట్లు పేర్కొన్నారు. మార్చి నెల వరకు ప్రక్రియ మొత్తం పూర్తి చేస్తామన్నారు. అప్పటి వరకు పంటలు అన్ని పూర్తి కావడం జరుగుతుందన్నారు. పూర్తిగా భూమి లేని ఎస్సీ రైతులకు మూడు ఎకరాలు, ఒక్క ఎకరం భూమి ఉన్న రైతులకు 2 ఎకరాలు, 2 ఎకరాలు భూమి ఉన్న ఎస్సీ రైతులకు ఒక ఎకరం భూమిని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మొత్తానికి ప్రతి ఎస్సీ రైతుకు మూడు ఎకరాల వ్యవసాయ భూమి ఉండాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు.

వికారాబాద్

ntnews.com ntvikarabad.com

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి



వికారాబాద్ టౌన్ : అతిథి గృహంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహిస్తున్న టీ మాస్ యూనియన్ నాయకులు



ధారూరు : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు

దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా, సంఘ సంస్కర్త, రచయిత, ఆధునిక విద్యతోనే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని ప్రపంచానికి చాటిన సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకొని బుధవారం నియోజకవర్గంలోని ఆయా పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అధ్యాపకులు, విద్యార్థులు ఆమె చిత్రపటానికి పుల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అదేవిధంగా విధులను నిర్వర్తిస్తున్న మహిళా ఉపాధ్యాయులకు తోటి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. నాడు మహిళలు వంటింటికే పరిమితమయ్యేవారని, నేడు పురుషులకు దీటుగా రాణిస్తున్నారని పలువురు పేర్కొన్నారు. కులమతాలకతీతంగా సమాజాన్ని ప్రేమించిన మాతృమూర్తి ఆమె అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆయా సంఘాల సభ్యులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

– వికారాబాద్ జోన్ బృందం



బంట్వారం : జయంతి ఉత్సవాల్లో మాట్లాడుతున్న ఉపాధ్యాయుడు సుదర్శన్



కోట్‌పల్లి : పూలే జయంతిని జరుపుకుంటున్న పలువురు నాయకులు



మోమిన్‌పేట : సావిత్రీబాయి పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



నవాబుపేట : ప్రాథమిక పాఠశాలలో..



నవాబుపేట : కస్తూర్బా పాఠశాలలో ఎస్‌వోను సన్మానించిన నాయకులు



నవాబుపేట : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ..



నవాబుపేట : గంగ్యాడ ఉన్నత పాఠశాలలో..

సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు

కోట్‌పల్లి : విద్యార్థులను సమాజ నిర్మాతలుగా మార్చేది ఉపాధ్యాయులేనని తహసీల్దార్ బుచ్చయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను తహసీల్దార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బుచ్చయ్య మాట్లాడుతూ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులేనని, భావి భారత పౌరులుగా మార్చడంలో ఉపాధ్యాయులే కీలకపాత్ర అన్నారు. ఎంఈవో చంద్రప్ప మాట్లాడుతూ సమాజంలో జీవన శైలి మార్చే శక్తి ఉపాధ్యాయులకు ఉందన్నారు. టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు విఠల్ మాట్లాడుతూ వేసవిలో ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని, పండిట్ అప్‌గ్రేడేషన్ చేపట్టాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యలు సాధించడంలో టీయూటీఎఫ్ రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నిర్మల, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు మల్లేశం, ఉపాధ్యాయులు,



కోట్‌పల్లి : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న తహసీల్దార్

కేజీబీవీపీ ఎస్‌వో పల్లవి, చైల్డ్‌లైన్ ప్రతినిధి శ్రీనివాస్ పాల్గొన్నారు.



బంట్వారం : క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ సుజాత, ఉపాధ్యాయులు

విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేయాలి

బంట్వారం :ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్ కోసం బంగారు బాటలు వేయాలని ఎంపీపీ సుజాత అన్నారు. మండల కేంద్రంలో టీయూటీఎఫ్ క్యాండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ టీయూటీఎఫ్ తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిందన్నారు. ఉద్యమంలో ఎంత కీలకంగా పని చేశారో అదేవిధంగా విద్యార్థులకు కూడా విద్య బోధన అలాగే అందిస్తున్నారన్నారు. విద్యార్థుల శ్రేయస్సు కోసం ఉపాధ్యాయులు పని చేయాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, మండల విద్యాధికారి చంద్రప్ప, ఎంపీటీసీ ప్రవీణ్, టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు విఠల్, సర్పంచ్ చంద్రకళ, టీఆర్ఎస్ నాయకుడు ఖాజాపాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తక్కువ నీటితో పంటలను సాగు చేయాలి

ధారూరు : రైతులు వ్యవసాయ సాగులో నీటిని వృథా చేయరాదని, తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలను సాగు చేసుకోవాలని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం రైతు శిక్షణా కేంద్రం శాస్త్రవేత్త ఎం.శివశంకర్ అన్నారు. బుధవారం మైలారంలో ఆత్మ ఆధ్వర్యంలో సాంకేతిక వ్యవసాయంపై రైతు శిక్షణ కేంద్రం అధికారులు రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రధాన మంత్రి కృషి సించాయ్ యోజన పథకం కింద రైతులకు సాంకేతిక వ్యవసాయంపై శిక్షణను ఇస్తున్నామని, రైతులు శిక్షణా కేంద్రంలో నేర్చుకున్న అంశాలను తూచ తప్పకుండా పాటిస్తే ఆశించిన దిగుబడులను సాధించవచ్చునని తెలిపారు.

రైతులు నేలను, భూగర్భ జలాలను సంరక్షించుకొనుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలను సాగు చేసి రైతులు ఆశించిన దిగుబడులను సాధించాలనేది కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి కృషి సించాయ్ యోజన పథకం ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ



మోమిన్‌పేట : రైతులకు శిక్షణ ఇస్తున్న అధికారులు



ధారూరు : మాట్లాడుతున్న రైతు శిక్షణ కేంద్రం అధికారులు

విశ్వవిద్యాలయం రైతు శిక్షణా కేంద్రం అధికారులు ఆర్.రవినాథ్, వై.లావణ్య, మండల వ్యవసాయ విస్తరణాధికారులు సంజూరాథోడ్, హరిప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

రైతులు అధిక దిగుబడులు సాధించాలి

మోమిన్‌పేట : రైతులు ఆధునిక పద్ధతులను అవలంభించి పంటలను సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయని వ్యవసాయ శాస్త్రవేత రాఘవయ్య రైతులకు సూచించారు. బుర్గుపల్లిలో (పీఎంకేవై) ప్రధాన మంత్రి కృషి సించాయ్ యోజన పథకం కింద రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నేలను, భూగర్భ జలాలను సంరక్షించుకొనుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. విత్తనశుద్ధి చేసి విత్తనాలు నాటాలని, సేంద్రియ ఎరువులు వినియోగించయచాలన్నారు. రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలను తప్పకుండా పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారులు హిమభిందు, వి.మాధవి, విస్తీర్ణాధికారి రమణీ, సర్పంచ్ పుణ్యమ్మ, రైతులు పాల్గొన్నారు.

Who is sitting opposite to F ?



Bank Specialist Officers Exam Special

Model Paper

Directions (1-5): In the following questions, the symbols $, %, @, © and * are used with the following meaning as illustrated below:

'P % Q' means 'P is neither greater than nor smaller than Q'.
'P $ Q' means 'P is neither smaller than nor equal to Q'.
'P © Q' means 'P is neither greater than nor equal to Q'.
'P * Q' means 'P is not greater than Q'.
'P @ Q' means 'P is not smaller than Q'.

Now in each of the following questions, assuming the given statements to be true, find which of the three conclusions I, II and III given below them is/are definitely true and give your answer accordingly.

Q1. Statements: V © K, K @ B, B $ M
Conclusions:
I. V © BII. M © KIII. M © V
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q2. Statements: D * R, R % F, F $ T
Conclusions:
I. F % DII. F $ DIII. T © R
(a) Only I is true (b) Only II is true (c) Only III is true (d) Only either I or II is true (e) Only either I or II and III are true

Q3. Statements: N @ D, D * K, K $ A
Conclusions:
I. K @ NII. A © DIII. N $ A
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q4. Statements: K @ T, T $ N, N © R
Conclusions:
I. R $ KII. N * KIII. K $ N
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q5. Statements: W % K, K © F, D $ F
Conclusions:
I. D $ KII. D $ WIII. F @ W
(a) Only I and III are true (b) Only I and II are true (c) Only II and III are true (d) All I, II and III are true (e) None of these

Directions (6-10): Study the following arrangement carefully and answer the questions given below:

4 K @ 1 E F © 2 H D % 3 8 B I M 6 * U W Y 5 $ 9 G J # 7 A

Q6. Which of the following is the eighth to the left of the nineteenth from the left end of the above arrangement?
(a) % (b) U (c) D (d) # (e) None of these

Q7. How many such consonants are there in the above arrangement, each of which is immediately preceded by a letter and immediately followed by a number?
(a) None (b) One (c) Two (d) Three (e) More than three

Q8. Four of the following five are alike in a certain way based on their positions in the above arrangement and so form a group. Which is the one that does not belong to that group?
(a) F 2 © (b) J G $ (c) W 5 Y (d) D 3 % (e) 5 9 $

Q9. If all the numbers in the above arrangement are dropped, which of the following will be the fourteenth from the left end?
(a) M (b) % (c) D (d) W (e) None of these

Q10. How many such symbols are there in the above arrangement, each of which is immediately preceded by a letter and immediately followed by a number?
(a) None (b) One (c) Two (d) Three (e) More than three

Directions (11-15): Study the following information carefully and answer the questions given below:

Eight persons, viz A, B, C, D, E, F, G and H are sitting around a circular table facing towards the centre of the table but not necessarily in the same order. Each of them has a different age viz. 21, 32, 19, 25, 27, 33, 20 and 16 but not necessarily in the same order.

A, who is16 year old, sits third to the left of E. The one who is 20 year old sits on the immediate right of A. D, who is 32 year old, sits second to the right of B. B does not sit adjacent to E. C, who is 19 year old, sits exactly in the middle of the one who is 27 year old and the one who is 20 year old. G is 21 year old and sits second to the left of H who is 33 year old.

Q11. Who sitting third to the right of D?
(a) C (b) E (c) G (d) B (e) None of these

Q12.Who is sitting exactly between G and H?
(a) The one who is 27 year old (b) The one who is 32 year old (c) The one who is 25 year old (d) The one who is 21 year old (e) None of these

Q13. Who is sitting opposite to F?
(a) B (b)A (c) C (d) D (e) None of these

Q14. Who is sitting third to the right of a person who is 20 year old?
(a) The one who is 27 year old (b) The one who is 21 year old (c) The one whois 19 year old (d)The one who is 16 year old (e) None of these

Q15 If G is related to H, and H is related to A, in the same way, F is related to?
(a) A (b) B (c) D (d) E (e) None of these

Directions (16-20): Read the following information carefully and answer the questions given below:

A word and number arrangement machine when given an input line of words and numbers rearranges them following a particular rule and generates stepwise outputs till the arrangement is complete following that rule.Following is an illustration of input and steps of rearrangement till the last step.

Input: he 65 will 17 punish 39 all 23 those 45 kite 42
Step I: 650 he will punish 39 all 23 those 45 kite 42 171
Step II: will 650 he punish 39 23 those 45 kite 42 171 all
Step III: 452 will 650 he punish 39 those kite 42 171 all 233
Step IV: those 452 will 650 punish 39 kite 42 171 all 233 he
Step V: 424 those 452 will 650 punish kite 171 all 233 he 395
Step VI: punish 424 those 452 will 650 171 all 233 he 395 kite
And Step VI is the last step of the input.

As per the rules followed in the above steps, find out the answer to each of the questions given below:

Input: term 75 made 69 by 19 strong 31 from order 49 53

Q16. In which step the elements 'strong from order' found in the same order?
(a) Step I (b) Step II (c) Step III (d) Step VI (e)None of these

Q17. In step IV, which of the following word/number would be at 3rd position to the left of 4th from the right end?
(a) Order (b) 53 (c) made (d) term (e) None of these

Q18. What is the difference of numbers which is obtained by third from left end in step III and the number which is obtained in extreme right in Step I?
(a) 561 (b) 559 (c) 560 (d) 562 (e) 557

Q19. Which of the following would be the step II after arrangement?
(a) 750 term made 69 strong 31 from order 49 53 191 by (b) term 750 made 69 strong 31 from order 49 53 by 191 (c) term 750 made strong 69 31 from order 49 53 191 by (d) term 750 made 69 strong 31 from order 49 53 191 by (e) None of these

Q20. In step IV, 'strong ' is related to 'term' and '53' is related to 'by'. In the same way '191' is related to?
(a) 692 (b) made (c) from (d) 313 (e) None of these

G.RamaKrishna
Reasoning Faculty
Raghavendra Coaching Centre,
Ameerper, Hyd
9247345095



Directions(21-25): Read the following information and answer the questions that follow:

Seven teachers A, B, C, D, E, F and G are teaching seven subjects History, Geography, Physics, Chemistry, Maths, Biology and English from Monday to Friday. Each teacher teaches a different subject and not more than two subjects are taught on any one of the days. Chemistry is taught by B on Tuesday. D teaches on Friday but neither Geography nor Physics. F teaches History but neither on Thursday nor on Friday. A teaches English on the day on which History is taught. C teaches Maths on Monday. Geography and Chemistry are taught on the same day. G teaches on Thursday.

Q21. English is taught on which day?
(a) Wednesday (b) Monday (c) Tuesday (d) Data inadequate (e) None of these

Q22. Which of the following subjects is taught by 'G'?
(a) Biology (b) Geography (c) Physics (d) Chemistry (e) None of these

Q23. Geography is taught on which day?
(a) Monday (b) Tuesday (c) Wednesday (d) Thursday (e) None of these

Q24. Which subject is taught on Friday?
(a) Physics (b) History (c) Geography (d) Biology (e) None of these

Q25. Which of the following pairs of persons teaches on Tuesday?
(a) B and D (b) A and B (c) B and F (d) B and E (e) None of these

Directions (26-28): Study the following information carefully and answer the given questions:

P,Q,R,S,T,U,V,W,X and Y are ten members of the family. P is married to Y. Q is daughter of X. Y and X are brothers. T is sister of Q. U is mother in law of P. X is the son of V. R is the mother of T. S is the son of R. W is the mother in law of Y.

Q26.How is P related to W?
(a) Uncle (b)Aunt (c) Father (d) Mother (e) Daughter

Q27.How many female members are there in the family?
(a) Six (b) Five (c) Three (d) Two (e) Seven

Q28.How is U related to Q?
(a) Grandfather (b) Sister (c) Grandmother (d) Mother(e) Daughter

Direction (29-30): Study the following information carefully and answer the given questions:

Shobha goes 5 km west from point P and then she take right turn and walk 4km . Again she take right turn and walk 10 km and reach point Q. From Q she take left turn and walk 3km. Again she take left turn and walk 4km and reach point R. From R she walk 7km south and reach point S.

Q29. What is distance between P and S?
(a) 1m (b) 2km (c) 3km (d) 1km (e) None of these

Q30. Point P is in which direction with respect to point R?
(a) South-West (b) North-west (c) West (d)Can not determine (e) None of these

Directions (31–35): In each question below are given some statements followed by two conclusions numbered I and II.

You have to take the given statements to be true even if they seem to be at variance with commonly known facts. Read all the conclusions and then decide which of the given conclusions logically follows from the given statements, disregarding commonly known facts. Give answer

(a) If only conclusion I follows. (b) If only conclusion II follows. (c) If either conclusion I or II follows.
(d) If neither conclusion I nor II follows. (e) If both conclusions I and II follow.

Q31. Statements:
Some light is green. No green is tree. Some tree is pen.
Conclusions:
I. Some light is not tree. II. All tree being light is possibility.

Q32.Statements:
All mouse is laptop. Some laptop is sony.
No sony is xiomi.
Conclusions:
I. Some mouse is sony. II. Some mouse is not xiomi.

Q33.Statements:
Some rural is gramin. All gramin is bank. No gramin is gomti.
Conclusions:
I. Some rural is not gomti. II. No bank is gomti.

Q34.Statements:
Some kashi is baroda. All kashi is prathma. No baroda is aryavart.
Conclusions:
I. All aryavart being prathma is possibility. II. All kashi being prathma is possibility.

Q35.Statements:
Some jeans is shirt. Some shirt is red. All red is light.
Conclusions:
I. Some jeans are red. II. All light being red is a possibility.

Directions (36-40): Study the information and answer the following questions:

In a certain code language
"house are expected thinks" is coded as " 5JG 7DV 2QZ 4RS"
"criticism helps and policy" is coded as " 5BK 2MZ 4OS 8RX "
"opposition leader said about" is coded as " 4TZ 3HH 5DO 9NL "

Q36. What is the code for 'government' in the given code language?
(a) 7MT (b) 9NT (c) 9JT (d) 9MT (e)None of these

Q37. What is the code for 'speaks' in the given code language?
(a) 15JH (b) 5KH (c) 5JI (d) 5PH (e)None of these

Q38. What is the code for 'chair' in the given code language?
(a) 4HX (b) 13HX (c) 3IX (d) 3HD (e)None of these

Q39.What is the code for 'argument' in the given code language?
(a) 7NZ (b) 17MZ (c) 7MZ (d) 7MO (e)None of these

Q40. What is the code for 'immediately' in the given code language?
(a) 9KR (b) 10KR (c) 10LR (d) 11KR (e)None of these

KEY

1-C 2-E 3-A 4-D 5-B 6-A 7-C
8-B 9-D 10-E 11-A 12-C 13-A
14-B 15-D 16-C 17-A 18-B 19-D
20-D 21-A 22-C 23-B 24-D 25-D
26-E 27-A 28-C 29-D 30-A 31-E
32-D 33-A 34-A 35-B 36-D 37-E
38-A 39-C 40-B

World Economic Forum invites KTR

- Industries Minister KT Rama Rao has been invited by the World Economic Forum (WEF) to take part in its annual meeting. The meeting is expected to see about 2,000 members participating from across the world. They include researchers working to usher in fourth industrial revolution, policy makers and businessmen. The event will also be attended by science and technology, innovation, electronics and communications and IT Ministers. The forum has asked Rao to speak on the efforts being made to make Hyderabad a startup capital, implementation of water and broadband grid under the Mission Bhagiratha.

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

The new director of SFIO is ?

Current Affairs




Raghunath Pavan Kumar
Kautilya careers,
Hyderabad

1) In which state, the 171st Araadhanai Music Festival (AMF) has started?
a. Tamilnadu b. Karnataka
c. Kerala d. Andhra Pradesh

2) The new Foreign Secretary of India is..?
a. Priya Purushottam
b. Vijay Keshav Gokhale
c. Anjana Chaturvedi
d. Manohar Mehta

3) Shiv Kapur has won the Royal Cup at Pattaya recently. He is a … ?
a. Badminton player b. Cricketer
c. Golfer d. Squash player

4) Which state has become second state in the North East after Sikkim to achieve the status as Open Defecation Free (ODF) state?
a. Andhra Pradesh b. Nagaland
c. Tripura d. Arunachal Pradesh

5) The mini-ministerial meeting of WTO members from both rich and developing nations will be hosted by which country in February 2018 to revitalize the multi-lateral trade body?
a. India b. Australia
c. Norway d. Bhutan

6) Name the country that has launched the world's largest human genome research project ?
a. Japan b. China
c. Bhutan d. India

7) Uttar Pradesh will be the theme state for which edition of Surajkund International Crafts fair?
a. 30th b. 31st c. 32nd d. 34th

8) Jitu Rai , won gold in men's senior 50m pistol event at which edition of National Shooting Championships Competition (NSCC-2017)?
a. 59th b. 60th c. 63rd d. 61st

9) Which country has officially confirmed withdrawal from United Nations Educational, Scientific and Cultural Organization (UNESCO) after USA recently?
a. Israel b. Iran
c. Italy d. India

10) The new President of the Indian Council of Cultural Relations (ICCR) is ….?
a. Vijay kumar
b. Vinay Sahasrabuddhe
c. Vinod Kaparti
d. Varun Kambhapati

11) Which anniversary of First Flag Hoisting Day has celebrated in Andaman and Nicobar Islands on December 30, 2017?
a. 70th b. 71st c. 74th d. 78th

12) Among the following, who has been named as the Globe Soccer's Best Player for the year 2017?
a. Lionel Messi b. Franck Ribéry
c. Micheal missey d. Christiano Ronaldo

13) Viswanathan Anand, Indian chess Grand Master , has won ……. in the 2017 World Blitz Chess Championship at Riyadh, Saudi Arabia recently?
a. Bronze b. Silver
c. Gold d. None

14) Which session of the Indian History Congress (IHC) has started at the Jadavpur University campus in Kolkata, recently?
a.77th b.78th c.79th d.80th

15) India's first bitcoin trading app for transacting in virtual currencies will be launched by……?
a. Mercury exchange
b. Jupiter exchange
c. Pluto exchange
d. Neptune exchange

16) As per latest report by CARE Ratings, India's rank on a list of countries with highest Non-performing Assets (NPA) levels is ………..?
a. 2nd b. 3rd c. 4th d. 5th

17) In which state recently, The 25th edition of National Children Science Congress (NCSC-2017) has started ?
a. Gujarath b. Kerala
c. Karnataka d. Sikkim

18) Name the newly appointed joint secretary in Prime Minister's Economic Advisory Council (PMEAC)?
a. Sudhesh jadhav
b. Sumita Misra
c. Amith pardhiv
d. Ankush goel

19) The new director of Serious Fraud Investigation Office (SFIO) is …..?
a. Neeraj chary
b. Sudhesh garg
c. Amardeep Singh Bhatia
d. Naresh shukla

20) Which Bollywood Actress has been named PETA's Person of the Year 2017 ?
a. Deepika padukone
b. Kareena Kapoor
c. Kajal Agarwal
d. Anushka Sharma

21) Who has won women's 25m pistol gold at the 61st National Shooting Championship (NSCC-2017)?
a. Anisa Sayyed
b. Amisha pardhu
c. Ananya Sharma
d. Ankita arora

22) Which veteran singer among the following, has been selected for the prestigious 2017 Harivarasanam award, instituted by the Kerala government?
a. Janaki b. Chitra
c. Susheela d. Shreya Ghoshal

Lok Sabha passes triple talaq bill

- Lok Sabha Passed the triple talaq Bill on 28th December. The Muslim Women (Protection of Rights on Marriage) Bill, 2017, which prohibits divorce by pronouncing instant talaq, or talaq-e-biddat, was passed. The bill allows the victim to approach a magistrate to seek "subsistence allowance" for herself and minor children. All kinds of instant triple talaq - spoken, in writing or by electronic means, such email, text message or WhatsApp - would be illegal and void.



23) The new Director General of Narcotics Control Bureau (NCB) is ………….?
a. Mandeep shukla b. Ajay verma
c. Abhay d. Abhuday

24) According to the report " 2018 World Economic League Table", which country will overtake the United Kingdom and France in 2018 to become the world's fifth-largest economy in terms of the United States dollar.?
a. China b. Japan
c. Myanmar d. India

25) Which Smart phone manufacturer has recently launched its 'Bill Payments' on its flagship payments service , in partnership with Axis Bank. ?
a. Samsung b. Micromax
c. Redmi d. None

26) The well-known Indian author, an inspirational speaker and storyteller, has been felicitated by the Writers and Publishers of Sri Lanka in Colombo for his contribution to children's literature. Name him/her?
a. Parthasarathy
b. Ramendra Kumar
c. Rajendra kumar
d. Raghunatha chary

27) President Ram Nath Kovind has formally inaugurated the 100th annual conference of Indian Economic Association (IEA) at Acharya Nagarjuna University (ANU).In which state the university is?
a. Andhra Pradesh
b. Tamilnadu
c. Telengana
d. Karnataka

28) The 2018 ASEAN-India Pravasi Bharatiya Divas was celebrated in … ?
a. Paris b. Singapore
c. London d. Hongkong

29) In which country, The world's tallest and longest glass floor bridge has been opened?
a. Japan b. Bangladesh
c. China d. India

30) India's first runway on 'Sea Bridge' will come up in which state/UT?
a. Puducherry
b. Andaman and nicobar
c. Delhi
d. Lakshadweep

ANSWERS

1-a	2-b	3-c	4-d	5-a	6-b
7-c	8-d	9-a	10-b	11-c	12-d
13-a	14-b	15-c	16-d	17-a	18-b
19-c	20-d	21-a	22-b	23-c	24-d
25-a	26-b	27-a	28-b	29-c	30-d

ఉత్తమ ఫలితాలకు కృషి చేయాలి: ఎంపీపీ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, సర్పంచ్

బషీరాబాద్: పరీక్షల సమయం సమీపిస్తున్నది. ఉపాధ్యాయులు ఉత్తమ ఫలితాలకు కృషి చేయాలని ఎంపీపీ కరుణఅజయ్‌ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పీఆర్టీయూ సంఘ క్యాలెండర్ ఆవిష్కరణ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడుతూ రెండు నెలలు విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కష్టపడితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యార్థులకు పాఠాలు చెప్పాలన్నారు. అనుకున్న ఫలితాలు రావాలంటే ప్రతి ఉపాధ్యాయుడు కష్టపడి బోధించాలన్నారు. ఉత్తమ ఫలితాలు వస్తే మండలానికి పేరు రావడంతో పాటు ఉపాధ్యాయులపై తల్లిదండ్రులకు నమ్మకం వస్తుందన్నారు. ఉపాధ్యాయులు అనుకుంటే ఫలితాలు సాధించడం పెద్ద కష్టమైన పని కాదన్నారు. సర్పంచ్ జయమ్మ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పటించి విద్యార్థులకు మార్గదర్శకం కావాలని సూచించారు. ఉత్తమ ఫలితాలు సాధించాలంటే క్రమశిక్షణ చాలా ముఖ్యమని పేర్కొన్నారు. సమిష్టిగా కృషి చేస్తేనే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. కార్యక్రమంలో ఎంఈవో నర్సింగ్‌రావు, ఇన్‌చార్జి ఎంపీడీవో ఉమాదేవి, పీఏసీఎస్ డైరెక్టర్ అజయ్‌ప్రసాద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బన్సీలాల్, ఎంపీటీసీ నరేశ్, కో-ఆప్షన్ సభ్యులు యూసుబ్‌ఖాన్, ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు నాగేంద్రయ్య, పీఆర్టీయూ అధ్యక్ష, కార్యదర్శులు రవికాంత్, నర్సింహారెడ్డి, సభ్యులు సాజిదాబేగం, పైముదబేగం, మహేశ్, నాగరాజు, బిక్షపతి, మోసిన్, శ్రీనివాస్, ఉపాధ్యాలు ముసావీర్, ఎల్లప్ప, సుజాత, గాయిత్రి పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మంచి మార్పు

– రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి

తాండూరు టౌన్: గీతా సత్సంగ్ సమితి, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీ గురువారం నుంచి బుధవారం వరకు వారం రోజుల పాటు తాండూరు పట్టణంలోని ఆర్యవైశ్య ఓపెన్ ఆడిటోరియంలో నిర్వహించిన 138వ శ్రీవిష్ణు సహస్రనామ అఖండ పారాయణ సప్తాహము, 1151వ విష్ణు సహస్రనామ యజ్ఞం కార్యక్రమం వైభవంగా జరిగింది. ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో మనిషిలో మంచి మార్పు వస్తుందన్నారు. సమాజ హితానికి గీతా సత్సంగ్ సమితి, ఆర్యవైశ్య సంఘం చేపట్టిన కార్యక్రమం అభినందనీయమన్నారు. తాండూరులో గీతా పారాయణ మందిరానికి స్థలం ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం పీఠాధిపతులచే ఆశీర్వాదం తీసుకున్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కోట్రికె విజయలక్ష్మితో పాటు ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, పట్టణ పుర ప్రముఖులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి



సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళ్లర్పిస్తున్న నేతలు

తాండూరు టౌన్: భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయురాలు, రచయిత, ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని ప్రపంచానికి చాటిన సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని బుధవారం తెలంగాణ బీసీ సంఘం ఆధ్వర్యంలో తాండూరు చైతన్య జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలేకు నేతలు, అధ్యాపకులు, విద్యార్థులు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కార్యదర్శి యు.రమేశ్‌కుమార్, బీసీ సంఘం తాండూరు నియోజకవర్గం కన్వీనర్ కందుకూరి రాజ్‌కుమార్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన మాతృమూర్తి సావిత్రిబాయి పులే అన్నారు. భర్త జ్యోతిరావు పూలేతో కలిసి పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించి స్త్రీ విద్యా అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. నేటి యువతరం నిష్టతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. టీడీపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ సుమిత్‌గౌడ్, బీజేపీ నేతలు పూజారి పాండు, భద్రేశ్వర్, బొప్పి సురేశ్, బీసీ సంఘం జిల్లా కార్యదర్శి బసయ్య, సయ్యద్ శుకూర్‌తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

యాలాలలో

యాలాల: మహిళలు కట్టుబాట్లకు లోబడి బయటికి రాలేని రోజుల్లో సావిత్రీబాయి పూలే మహిళల సాధికారతకోసం విశేషకృషి చేసిన మహోన్నతురాలని ప్రజాసంఘాల నాయకులు పేర్కొన్నారు. బుధవారం యాలాల మండల కేంద్రంలో సావిత్రీబాయిపూలే 186వ జయంతిని ప్రజాసంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. అప్పట్లో పురుషాధిక్యతను, బాల్యవివాహాలను అడ్డుకున్న మహానీయురాలని అన్నారు. సావిత్రీబాయిపూలే మొదటి మహిళా ఉపాధ్యాయురాలని, స్త్రీ విద్యకు అప్పట్లో పునాది రాయి వేసిన మొదటి వ్యక్తి అన్నారు. ప్రతి మహిళ పూలే అడుగుజాడల్లో నడువాలని సూచించారు.కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బుగ్గప్ప, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మల్కయ్య, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు కె.హన్మంతు, సిఐటీయూ మహిళా నాయకురాళ్లు మంజుల, యాదవ సంఘం మండల కార్యదర్శి జి.నర్సిములు, మాజీ మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు హన్మమ్మ, సిసి లు రాజేశ్వరి, సీఐటీయూ నాయకులు వెంకటయ్య, నారాయణరెడ్డి, నర్సిములు, కె.నర్సిములు పాల్గొన్నారు.

నేడు కోటబాసుపల్లికి సబితారెడ్డి రాక

తాండూరు రూరల్: మాజీ హోం మంత్రి పి.సబితాఇంద్రారెడ్డి గురువారం తాండూరు మండలం కోటబాసుపల్లి గ్రామానికి రానున్నారు. వారి మాతృమూర్తి వెంకటమ్మ సొంత గ్రామంలో నిర్వహించే ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి విచ్చేయనున్నారు. సిటికేబుల్ ఎండీ నర్సింహారెడ్డి(బాబు), కార్తీక్‌రెడ్డితోపాటు కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరు కానున్నట్లు కుటుంబ సభ్యులు బుధవారం తెలిపారు.

తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి

– సీటీ కేబుల్ ఎండీ నర్సింహారెడ్డి



అంగన్‌వాడీ చిన్నారులకు దుస్తులు అందజేస్తున్న దృశ్యం

పెద్దేముల్: విద్యార్థులంతా బాగా చదువుకుని తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సిటీ కేబుల్ మేనేజింగ్ డైరెక్టర్ జి.నర్సింహారెడ్డి (బాబు) చెప్పారు. మండల కేబుల్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని గాజీపూర్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు, అంగన్‌వాడీ కేంద్రం చిన్నారులకు తన తల్లి గొట్టిగ వెంకటమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా దుస్తులు, నోటు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డు కాదని అన్నారు. కష్టపడి చదివే విద్యార్థులకు తనవంతు సహకారం అందజేస్తానని అన్నారు. విద్యార్థులకు షూ, బెల్టులు, ఆటవస్తువులు కూడా అందజేస్తామని పేర్కొన్నారు. గ్రామంలో తన తల్లిదండ్రుల స్మారకార్థం బస్‌షెల్టర్ నిర్మిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆనందలక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు మల్లారెడ్డి, అంగన్‌వాడి టీచర్ జహంగీర్‌బేగం, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్‌చారి, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట కన్వీనర్ రియాజ్, స్థానిక నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, కేబుల్ ఆపరేటర్ల సంఘం ఉపాధ్యక్షుడు నసీర్, మహేష్, పరమేశ్వర్, శేఖర్‌రెడ్డి, లాలప్ప, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

24 గంటల కరెంటుతో దేశవ్యాప్త చర్చ

రూ.నాలుగున్నర కోట్లతో సీసీ రోడ్లకు ప్రతిపాదనలు: ఎంపీపీ కరుణఅజయ్‌ప్రసాద్



ఎంపీడీవోతో కలిసి మాట్లాడుతున్న ఎంపీపీ

బషీరాబాద్: వ్యవసాయానికి నిరంతర కరెంట్ సరఫరా చేయడంతో దేశవ్యాప్తంగా చర్చ ప్రారంభమైందని ఎంపీపీ కరుణఅజయ్‌ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్టం వస్తే కరెంట్ తీగలపై బట్టలు ఆరేసుకోవాలని అవహేళన చేసిన వారికి నిరంతర కరెంట్ సరఫరా చేసి వారి నోళ్లు మూయించిన గొప్ప వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఎవ్వరూ ఎన్ని విమర్శలు చేసినా రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి వ్యవసాయానికి 24 గంటలు కరెంట్ ఇస్తున్నారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి ప్రవేశ పెడుతున్నవి శాశ్వతమైన పథకాలని చెప్పారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, పేదవారి పెండ్లిండ్ల కోసం కల్యాణలక్ష్మి, షాదీముబారక్, గొల్ల, కురుమల కోసం గొర్రెల పంపిణీ, మత్స కారుల కొరకు చేప పిల్లల పంపిణీ వంటి పథకాలు ఈ కొవలోకే వస్తాయన్నారు.

పథకాల ప్రవేశం వెనుక వ్యక్తుల ఆర్థిక అభివృద్ధి కూడా ఇమిడి ఉందన్నారు. మండలంలో అన్ని గ్రామాల్లో, తాండల్లో సీసీ రోడ్లు నిర్మించేందుకు రూ. నాలుగున్నర కోట్లతో ప్రతిపాదనలు తయారు చేసి పంపినట్లు చెప్పారు.

సెల్‌టవర్ ఏర్పాటును నిలిపివేయాలని వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న తిమ్మాయిపల్లి గ్రామస్తులు

యాలాల: గ్రామంలో జనసంచారం ఉన్న చోట సెల్‌టవర్ ఏర్పాటును నిలిపి వేయాలని తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన వై.హన్మంతు, రామప్ప,నర్సిములు, కాశప్పలు బుదవారం మండల తహసీల్దార్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రామంలో సెల్‌టవర్ ఏర్పాటు వల్ల ప్రజలకు రేడియేషన్ వల్ల గుండె సంబంధ వ్యాదులు వచ్చే అవకాశం ఉందని, గ్రామానికి దూరంగా టవర్‌ను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.ఇప్పటికే పలు మాధ్యమాలలో సెల్‌టవర్‌ల గురించి ప్రసారాలు కొనసాగుతుండటంతో గ్రామస్తులు భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. టవర్‌తో ప్రజలు అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉండటంతో టవర్‌ను జనసంచారం లేని చోట ఏర్పాటు చేయాలని వారు కోరారు.

నేడు టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం

పెద్దేముల్/తాండూరు రూరల్: టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం నేడు (గురువారం) తాండూరులో నిర్వహించబడుతుందని పెద్దేముల్ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు కోహీర్ శ్రీనివాస్‌యాదవ్, పొట్టిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, తాండూరు మండల పార్టీ అధ్యక్షుడు జి.రాందాస్ ముదిరాజ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంతటి పాండయ్య ఫంక్షన్ హాల్‌లో ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు ప్రజాప్రతినిధులు, రైతు సమన్వయ సమితి డైరెక్టర్లు, పార్టీ మండల, గ్రామ కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

బాల్య వివాహాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి

– ఎంపీడీవో రామప్రసన్న



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో రామప్రసన్న

పెద్దేముల్: బాల్య వివాహాలవల్ల కలిగే అనర్థాల గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఎంపీడీవో రామప్రసన్న చెప్పారు. బుధవారం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో చైల్డ్‌లైన్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ బాల్య వివాహాల ద్వారా కలిగే సమస్యలను వివరించారు. బాల్య వివాహాలవల్ల కుటుంబాలు మరింత పేదరికంలోకి వెళ్తాయని చెప్పారు. పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ కె.పెంటప్ప మాట్లాడుతూ బాలికలు తమ హక్కులకు భంగం వాటిల్లిందని గుర్తిస్తే వెంటనే 1098కు ఫోన్ చేయాలన్నారు. బడీడు పిల్లలంతా బడిలోనే ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ బాల్యవివాహాలు చేసుకునేందుకు అంగీకారం తెలపవద్దని సూచించారు. ఆకతాయిలు వేధిస్తే తమకు అందుబాటులో ఉండే ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని చెప్పారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మల్లమ్మ, చైల్డ్‌లైన్ మండల కన్వీనర్ నర్సింహులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

మధ్యాహ్నమే మూసివేసిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల

★ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్న నలుగురు ఉపాధ్యాయులు
★ పాఠశాల మూసివేతపై గ్రామస్తుల ఆగ్రహం
★ ఎంఈవో, ఉపాపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల డిమాండ్

పరిగి రూరల్ : పరిగి మండంలోని చిట్యాల్ ప్రాథమిక పాఠశాలను మధ్యాహ్నం వరకు కొనసాగించి విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యాశాఖ అధికారులకు ఎలాంటి సమచారం ఇవ్వకుండా పాఠశాలను మూసి వేయడంపట్ల విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిట్యాల్ ప్రాథమిక పాఠశాలలో ఐదు మంది ఉపాధ్యాయులు ఉండగా ఒక్క మహిళా ఉపాధ్యాయురాలు బుధవారం సెలవు పెట్టారు. మిగతా ముగ్గురు మహిళా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుడు ఎండీ. ఉస్మాన్అలీలు బుధవారం మధ్యాహ్నం వరకు పాఠశాలను కొనసాగించారు. పరిగి మండల కేంద్రంలో బుధవారం మధ్యాహ్నం ఓ ప్రైవేట్ సంఘం వారు సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి చిట్యాల్ మహిళా ఉపాధ్యాయులను ముగ్గురిని ఆహ్వానించారు. మధ్యాహ్నం పాఠశాలను మూసివేసి ఈ కార్యక్రమానికి మహిళా ఉపాధ్యాయులతో పాటుగా ప్రధానోపాధ్యాయుడు ఎండీ. ఉస్మాన్అలీలు కూడా పరిగికి వెళ్లారు. పాఠశాలను మూసి వేయడంతో విద్యార్థులు ఇంటికి వెళ్లి వారి తల్లిదండ్రులకు ఈ విషయం చెప్పడంతో వారు పాఠశాలకు వెళ్లి చూడగా తాళం వేసి ఉంది. ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా పాఠశాలను ఎందుకు మూసి వేశారని గ్రామస్తులు, విద్యార్థి సంఘాల నాయకులు ఉపాధ్యాయులను ప్రశ్నించగా ఎలాంటి సమాధానం చెప్పకపోవడంతో వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై పరిగి ఎంఈవో కె. అంజిలయ్యకు స్థానికులు సమచారం ఇచ్చారు. ఈ విషయంలో ఎంఈవో కూడా ఎలాంటి చొరవ చూపకపోవడం పట్ల విద్యార్థి సంఘాల నాయకులు మండిపడుతున్నారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహించని కార్యక్రమాలకు ప్రభుత్వ ఉపాధ్యాయులు వెళ్లాడంతో పాటుగా పాఠశాల మూసివేసిన విషయంలో విచారణ చేపట్టి ఉపాధ్యాయులు, ఎంఈవోపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. కాగా పాఠశాల మూసి వేత విషయంలో పరిగి ఎంఈవో, చిట్యాల్ హెచ్ఎంలు పరిగిలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సమక్షంలోనే భిన్న వాదలను చేసుకున్నారు. తనకు ఎలాంటి సమచారం ఇవ్వలేదని ఎంఈవో చెప్పగా, ఎంఈవోకు సమాచారం ఇచ్చిన తరువాతనే మధ్యాహ్నం పాఠశాలను మూసి వేశానని హెచ్ఎం సభలో తెలుపారు. దీంతో సభలో కొంత సేపు ఎంఈవో, హెచ్ఎం మధ్య చిన్నపాటి వాగ్వివాదం చోటుచేసుకుంది. ఎమ్మెల్యే ఈ విషయంలో కలుగచేసుకొని ఇద్దరికి సర్దిచెప్పడంతో గొడవ సద్దుమణిగింది. కాని మధ్యాహ్నం పాఠశాల మూసి వేత విషయంలో ఎలాంటి స్పష్టత రాలేదు.


మధ్యాహ్నంకే మూసివేసిన చిట్యాల్ ప్రాథమిక పాఠశాల

ఎంఈవోకు సమాచారం ఇచ్చాం

పరిగి ఎంఈవో కార్యాలయం నుండి తమకు సమాచారం రావడంతో పాటుగా తమ యూనియన్ వారి సూచనల మేరకే పరిగిలో జరిగిన కార్యక్రమంలో పాఠశాలకు చెందిన ముగ్గురు ఉపాధ్యాయులతో పాటు నేను పాల్గొనడం జరిగింది. మధ్యాహ్నం వరకు పాఠశాలను కొనసాగించిన తరువాత ఎంఈవోకు సమచారం ఇచ్చి పాఠశాలను మూసివేసి కార్యక్రమానికి హజరు కావడం జరిగింది.

– ఎండీ. ఉస్మాన్అలీ, హెచ్ఎం, చిట్యాల్

పాఠశాల మూసివేతపై సమాచారం ఇవ్వలేదు

పరిగిలో జరిగే కార్యక్రమంలో చిట్యాల్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొనడం జరుగుతుందని హెచ్ఎం ఉస్మాన్అలీ నాకు సమాచారం అందించారు. పాఠశాలను మధ్యాహ్నం తరువాత మూసివేసిన విషయం తనకు సమచారం ఇవ్వలేదన్నారు. పాఠశాలను మూసి వేసిన విషయం డీఈవో దృష్టికి తీసుకెళతా. ఉన్నతాధికారుల సూచనల మేరకు సంబంధిత ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటాం.

– కె. అంజిలయ్య, పరిగి ఎంఈవో

గుండె పోటుతో సహకార ఉద్యోగి మృతి

కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి మహేందర్‌రెడ్డి


కుటుంబాన్ని పరామర్శిస్తున్న మంత్రి (ఇన్‌సెట్‌లో జయప్రకాశ్ (ఫైల్)

బషీరాబాద్: జిల్లా సహకార బ్యాంకులో సీనియర్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్న జయప్రకాశ్ (52) బుధవారం గుండెపోటుతో మృతి చెందాడు. మండల కేంద్రానికి చెందిన ఇతడు వికారాబాద్ జిల్లా సహకార బ్యాంకులో సీనియర్ ఇన్స్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. బుధవారం ఉదయం పొలంకు వెళ్లడంతో అక్కడే గుండెపోటుకు గురయ్యాడు. దీంతో కుటుంబ సభ్యులు సమాచారం తెలుసుకుని స్థానకంగా ఉన్న ప్రైవేట్ దవాఖానకు తరలించారు. వైద్యుడు పరీక్షించి పరిస్థితి విషయంగా ఉంది తాండూరు తీసుకపోవల్సిందిగా సూచించడంతో కుటుంబ సభ్యులు తాండూరు తరలించే ప్రయత్నం చేయగా జయప్రకాష్ మృతి చెందాడు. ఉదయం 11 గంటలకు నవాంధ్గి సహకార సంఘం ఉద్యోగులతో మాట్లాడినట్లు సహకార ఉద్యోగి తెలిపారు. ఇంతలోని మృతి వార్త వినడం కలచివేసిందని వారు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కొడుకులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

పరామర్శించిన మంత్రి మహేందర్‌రెడ్డి

జయప్రకాష్ మృతి స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న రవాణా మంత్రి బుధవారం సాయంత్రం మండల కేంద్రానికి వచ్చి కుటుంబ సభ్యులను పరమర్శించారు. ఈ సందర్భంగా వారికి ధైర్యం చెప్పారు. కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని పేర్కొన్నారు. మంత్రి వెంట అజయ్‌ప్రసాద్, తదితరులు ఉన్నారు.

సారా అమ్మకందారుల బైండోవర్


అమ్మకందారులను బైండోవర్ చేసిన పోలీసులు

యాలాల: మండల పరిధిలోని రాస్నం పంచాయతీకి చెందిన నలుగురు వ్యక్తులను బుధవారం యాలాల డిప్యూటీ తహసీల్దార్ భరత్ గౌడ్ ముందు తాండూర్ ఎక్సైజ్ పోలీసులు బైండోవర్ చేశారు. వీరు గత కొంత కాలంగా గ్రామంలో సారాయి అమ్మకాలను నిర్వహిస్తున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎక్సైజ్ పోలీసులు వారిని పట్టుకొని బైండోవర్ చేశారు. బైండోవర్ చేసిన వారిలో గ్రామానికి చెందిన బైకని చం ద్రప్ప, శాంతిబాయి, బద్లిబాయి, సోనీబాయిలు ఉన్నారు.

రైతుల ఆందోళనతో కదలిన సాగునీటి అధికారులు

– అక్కంపల్లి రైతులకు తీరనున్న సాగునీటి కష్టాలు

తాండూరు టౌన్: గత కొంత కాలంగా యాలాల మండలం అక్కంపల్లి గ్రామ రైతుల పంటపొలాల్లోకి జుంటుపల్లి ప్రాజెక్టులోని నీరు రాకపోవడంతో బాధిత రైతులు మంగళవారం తాండూరు ఇరిగేషన్ కార్యాలయం ముందు బాధను వ్యక్తం చేస్తూ ధర్నా చేయడంతో స్పందించిన అధికారులు బుధవారం అక్కంపల్లికి వెళ్లి రైతుల సమస్యను పరిశీలించారు.

సాగుటీని శాఖ డీఈ నీరజా రైతుల సమస్యను స్వయంగా పరిశీలించి వెంటనే జేసీబీని తెప్పించి రైతుల పొలాల్లోకి సాగు నీరు వెళ్లేలా తాత్కాలిక మరమ్మతులను చేయించారు. మిషన్ కాకతీయ కింద జుంటుపల్లి ప్రాజెక్టు పునరుద్ధరణకు మంజూరైన నిధులతో రైతులకు ఇబ్బందులు కలుగకుండా పనులు చేపిస్తామన్నారు. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులతో పాటు నేతలు తమకు శాశ్వత ఆనందం కలిగేలా పనులు చేపట్టాలని రైతులు కోరారు.


అక్కంపల్లి రైతులతో మాట్లాడుతున్న సాగుటీని శాఖ డీఈ నీరజా

డివైడర్‌ను ఢీ కొట్టిన డాంబరు వాహనం

పెద్దేముల్: పెద్దేముల్ చౌరస్తాలో కొత్తగా ఏర్పాటు చేసిన డివైడర్లను బుధవారం మధ్యాహ్నం డాంబారు వాహనం (బీటీ రోడ్డు వేసే వాహనం) ఢీ కొట్టింది. దీంతో డివైడర్లు పక్కకు జరిగాయి. ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరుగులేదు. కాగా డివైడర్ల నిర్మాణం నాసిరకంగా ఉండడంతో పగిలిపోతున్నాయని స్థానికులు వాపోతున్నారు.

దౌల్తాబాద్‌నుంచి తరలిన మైనార్టీ నాయకులు

దౌల్తాబాద్: కొడంగల్‌లో నిర్వహించిన ఇమాం, మౌజర్లకు నిర్వహించిన కార్యక్రమానికి దౌల్తాబాద్ మండల టీఆర్ఎస్,మైనార్టీ నాయకులు భారీగా తరలి వేళ్లారు. దౌల్తాబాద్‌నుంచి టీఆర్ఎస్ పార్టీ నాయకులను బైక్ ర్యాలీతోపాటు వివిధ వాహనాల్లో కార్యకర్తలతో భారీ సంఖ్యలో స్థానిక టీఆర్ఎస్ నాయకులు మోహన్‌రెడ్డి, ప్రమోద్ రావు, జాకీర్అలీ, మైపాల్‌రెడ్డిలు తరలివెళ్లారు.

లంబాడీలపై దాడులు అమానుషం

-తండాలకు కనీస సౌకర్యాలు కల్పించాలి
-లంబాడ రాష్ట్ర నాయకుడు రఘురాంరాథోడ్

వికారాబాద్ , కలెక్టరేట్ : లంబాడీలపై దాడులు అమానుషమని లంబాల రాష్ట్ర కార్యవర్గ నాయకుడు రఘురాంరాథోడ్ అన్నారు. బుధవారం వికారాబాద్ సేవాలాల్ సేన ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ లంబాడాలపై దాడులు జరుగడం అమానుషమని, దీనీనీ పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. గ్రామ పంచాయతీల ఏర్పాటుపై గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ వెంటనే కల్పించాలని కోరారు. తండాలలో సమస్యలు రోడ్డు రవాణ, తాగు నీటి సమస్యలు వెంటనే తీర్చాలన్నారు. విద్యా, వైద్యకు పెట్ట పీటను వేసి లంబాడిల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. 500 జనాభా కలిగిన తండాలను వెంటనే గ్రామ పంచాయతీలుగా మార్చాలని డిమాండ్ చేశారు. ఎస్టీలకు ప్రత్యేక సబ్‌ప్లాన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా మండలాల్లోని తండాల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందని, సమస్యలు తీర్చేందుకు సేవాలాల్ సేన ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ప్రేమ్‌చంద్‌నాయక్, రాష్ట్ర నాయకులు సుభాష్ నాయక్, అజయ్‌నాయక్, జిల్లా ఇన్‌చార్జీ ప్రతాప్‌సింగ్, జిల్లా అధ్యక్షుడు రాజు శంకర్, జఠావత్‌రవినాయక్, పరశురాంనాయక్, విజయ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘురాంరాథోడ్

పాషాపూర్ తండాలో చెరుకు పంట దగ్ధం

పెద్దేముల్: ప్రమాదవశాత్తు నిప్పంటుకుని చెరుకు పంట దగ్ధం అయింది. అందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని పాషాపూర్ తండాకు చెందిన కమ్లీభాయి భర్త రెడ్యానాయక్ సుమారుగా రెండెకరాల్లో చెరుకు పంటను సాగు చేస్తున్నారు. ప్రస్తుతం పంట కోత దశలో ఉంది. అయితే మంగళవారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తులు పంటకు నిప్పంటించారు. విషయాన్ని తెలుసుకుని వెళ్లేసరికి పంట మొత్తంగా అగ్నికి ఆహూతైంది. దీంతో బాధిత రైతులు లబోదిబోమంటున్నారు. రూ.వేలకు వేలు పెట్టుబడులు పెట్టామని, చేతికొచ్చిన సమయంలో ఘోరం జరిగిందని బాధిత రైతు కుటుంబం కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.


కాలిన పంటను చూసి విలపిస్తున్న బాధిత రైతు కుటుంబం

భళా బాలకేంద్రం



పోటీల్లో పాల్గొన్న విద్యార్థులతో డ్యాన్స్ టీచర్ అనురాధ

-అంతర్జాతీయ పోటీల్లో సత్తాచాటిన వికారాబాద్ విద్యార్థులు -కూచిపూడి, జానపద నృత్యంలో ప్రతిభ

వికారాబాద్, కలెక్టరేట్ : డిసెంబర్ 29 నుంచి 31 వరకు ఢిల్లీలో నిర్వహించిన అంతర్జాతీయ పోటీలలో వికారాబాద్ బాలకేంద్రం నుంచి పాల్గొన్న విద్యార్థులు ప్రతిభను కనబరిచి బహుమతులు సాధించారు. ఢిల్లీలో డిసెంబర్ 29 నుంచి 31వరకు నిర్వహించిన కూచిపుడి, సంగీతం, నృత్యం విభాగాల్లో ముగ్గురు విద్యార్థులు సత్తా చాటారు. జనవరి ఒకటో తేదీన బహుమతులను అందుకున్నారు. గత నెలలో నిర్వహించిన ప్రపంచ తెలుగు మహాసభల్లో వికారాబాద్ బాలకేంద్రం నుంచి 30మంది విద్యార్థులు పాల్గొని చక్కటి ప్రతిభతో బహుమతులు సాధించిన సంగతి తెలిసిందే. అలాగే ఢిల్లీలో జరిగిన పోటీలల్లో కూడా విద్యార్థులు సత్తా చాటారు. ఈ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్‌లను సాంస్కృతిక వికాస్ కేంద్ర వారు 'స్మృతి సంకలనం-2017' పేరుతో నిర్వహించారు. కార్యక్రమం సుభద్ర ఆడిటోరియమ్ జగన్నాథ్ మందిర్ త్యాగరాజ్‌నగర్ న్యూఢిల్లీలో నిర్వహించారు. పోటీలలో కూచిపూడిలో ఓపెన్ విభాగంలో వికారాబాద్ బాలకేంద్రం శిక్షకురాలు అనురాధ మొదటి స్థానంలో నిలిచింది. జూనియర్స్ విభాగంలో కూచిపూడి ప్రదర్శనతో ద్వితీయ, తృతీయ స్థానాల్లో అక్షర, తన్వీలు నిలిచారు. జానపద నృత్య ప్రదర్శనలో మనోజ్ఞకు తృతీయ స్థానం లభించగా, అక్షర కర్ణాటక సంగీతంలో తృతీయ స్థానంతో బహుమతి అందుకున్నది. కూచిపుడి, జానపద నృత్య విభాగాల్లో ముగ్గురు విద్యార్థులు చక్కటి ప్రతిభను చాటారు.



కూచిపూడి ప్రదర్శనలో బహుమతి అందుకుంటున్న అక్షర



ఢిల్లీలో బహుమతి అందుకున్న మనోజ్ఞ

చక్కటి ప్రదర్శనలు ఇస్తున్నారు..

-అనురాధ, వికారాబాద్ బాలకేంద్రం డ్యాన్స్ టీచర్



ఎక్కడ పోటీలు నిర్వహించినా బాలకేంద్రం విద్యార్థులు చక్కటి ప్రదర్శనతో విజేతలుగా నిలుస్తున్నారు. ఢిల్లీలో జరిగిన పోటీలలో ప్రతిభ కనబరిచి బహుమతులను సాధించడం పట్ల చాలా సంతోషంగా ఉంది. గత డిసెంబర్‌లో జరిగిన తెలుగు మహాసభలలో విద్యార్థులు మంచి ప్రతిభను కనబరిచి అందరి మన్ననలు పొందారు. కూచిపూడి, సంగీతం, తెలంగాణ బోనాలు, భరతనాట్యం తదితర అనేక ప్రదర్శనలు ఇచ్చి ఆకట్టుకున్నారు.




కళాకారుల విన్యాసాలు

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

-లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగితే విజయం తథ్యం -వికారాబాద్ ఎమ్మెల్యే బి.సంజీవరావు

వికారాబాద్ టౌన్ : విద్యార్థులు, యువకులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వికారాబాద్ ఎమ్మెల్యే బి.సంజీవరావు అన్నారు. బుధవారం వికారాబాద్ పట్టణంలోని అంబేద్కర్ భవనంలో జిల్లాస్థాయి యువజనోత్సవాల సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగితే జీవితంలో విజయాలు సాధించగలుగుతామని అన్నారు. ప్రతి విద్యార్థిలో పట్టుదల తప్పనిసరిగా ఉండాలని, పట్టుదలే విజయంవైపు నడిపిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరిలో ఏదో ఒక కళ దాగి ఉంటుందని, దాన్ని బయటకు తీయాలంటే ఇలాంటి పోటీల్లో పాల్గొనాలని సూచించారు. వికారాబాద్ జిల్లా చాలా వెనుకబడిన ప్రాంతం అని విద్యార్థులు ఆటపాటలు, చదువులో ప్రతిభ కనబరిచి ఉన్నతస్థాయి ఉద్యోగాలు పొంది ఇక్కడి పేదరికాన్ని తరిమికొట్టాలన్నారు. విద్యార్థులు తలుచుకుంటే జీవితంలో సాధించలేనిదేమీ లేదన్నారు. జిల్లాస్థాయి యువజనోత్సవ సాంస్కృతిక పోటీల్లో జిల్లాలోని 10 గ్రూపులు వారు పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఒగ్గు ఆటలు, లంబాడి కేలి, డప్పుల దరువులు, కోయవారి విన్యాసాలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పోటీల్లో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంస పత్రాలను అందించారు. కార్యక్రమాలకు న్యాయనిర్ణేతలుగా జ్వాలాముఖి, రాధికలు వ్యవహరించారు. జిల్లాస్థాయి పోటీల్లో గెలుపొందిన వారిని రాష్ట్రస్థాయి యువజన సాంస్కృతిక పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని యువజన క్రీడల అధికారులు తెలిపారు. కార్యక్రమంలో వికారాబాద్ ఎంపీపీ సామల భాగ్యలక్ష్మి, జడ్పీటీసీ ముత్తహర్‌షరీఫ్, మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, ఎంపీడీవో సత్తయ్య, యువజన క్రీడల జిల్లా అధికారి హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.



లంబాడీ కళాకారులతో ఎమ్మెల్యే తదితరులు



కోయ దొరల విన్యాసాలు

విద్యుత్ పొదుపును పాటిద్దాం..



- తరతరాలకు విద్యుత్‌ను అందిద్దాం..
- విద్యుత్ వాడకం, పొదుపుపై తగు సూచనలు, జాగ్రత్తలు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ : తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల జల విద్యుత్ ఉత్పత్తి పూర్తిగా పడిపోయింది. గ్యాస్ సరఫరా తగ్గి సహజ వాయువు ఆధారిత ఉత్పత్తి కూడా చాలా తగ్గింది. బొగ్గు ఆధారిత ఉత్పత్తే ప్రస్తుతం రాష్ట్రాన్ని కాపాడుతుంది. దీనికి తోడు విద్యుత్ వినియోగం విపరీతంగా పెరిగింది. ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు చేస్తేనే అంతరాష్ట్ర ట్రాన్స్‌మిషన్ కారిడార్ ద్వారా చాలా పరిమితంగా సరఫరా సాధ్యం అవుతుంది. ఈ పరిస్థితులన్నింటి వల్ల ప్రజలు విద్యుత్ కొరతను ఎదుర్కొంటున్నారు. దీనిని అధిగమించే వరకు ప్రతి ఒక్కరూ విద్యుత్ వాడడంలో పొదుపు చర్యలు పాటిస్తే, విద్యుత్ కాకుండా డబ్బు కూడా ఆదా అవుతుంది. ఇంధన వనరులను కాపాడుకోవచ్చు. ఒక యూనిట్ పొదుపు చేస్తే 1.2యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసినట్లే అవుతుంది. విద్యుత్ వాడకంపై 'నమస్తే తెలంగాణ' అందిస్తున్న ప్రత్యేక కథనం...

గృహిణులకు విద్యుత్ పొదుపుపై సూచనలు...

- పగలు లైట్లు వీలైనంత వరకు తగ్గించాలి. ఏసీకి బదులు ఫ్యాన్‌లను వాడండి.
- సీఎఫ్ఎల్ బల్బులు, ఎల్ఈడీ బల్బులు, స్లిమ్ ట్యూబ్ లైట్లనే వాడాలి. ఫ్రిజ్ డోర్లను సరిగ్గా మూసి, గ్యాస్కెట్‌లను సరిగ్గా చూసుకోవాలి.
- విద్యుత్ కుక్కర్ కంటే గ్యాస్ స్టౌపై వంట శ్రేయస్కరం. విద్యుత్ ఆదా అవుతుంది.
- తక్కువ బరువు, ఆటోమేటిక్‌గా పని చేసే ఐరన్ బాక్స్‌లను వాడాలి.
- వాషింగ్ మిషన్‌ను పూర్తి లోడ్‌కు సరిపడా బట్టలున్నప్పుడే వాడండి. డ్రైయర్ కాకుండా బట్టలను ఎండలోనే ఆరవేయండి.
- గీజర్‌కు బదులు సోలార్ వాటర్‌ను వాడండి.
- టీవీ చూసిన తర్వాత రిమోట్ కంట్రోల్ కాకుండా పవర్ స్విచ్ ఆఫ్ చేయండి.
- ఉదయం 6 నుంచి 9గంటల వరకు సాయంత్రం 6గంటల నుంచి 10గంటల వరకు ఎక్కువ కరెంట్ అవసరమయ్యే ఏసీ, గీజర్, గ్రైండర్ లాంటి పరికరాలను వాడకండి.
- ఐఎస్ఐ, స్టార్ రేటెడ్ మార్కు గల పరికరాలను మాత్రమే వాడాలి.

విద్యుత్ పొదుపునకు సూచనలు..

- అపరిమిత కాంతి కోసం ఎక్కువ లైట్లు వాడకండి. కిటికీలు తెరచి పనిచేయడం వల్ల సహజమైన వెలుతురు ఉపయోగపడుతుంది.
- నియాన్ సైన్ బోర్డులు బదులు పెయింట్ చేసిన సైన్‌బోర్డులు మాత్రమే వాడాలి.
- దుకాణాలు, షోరూంలు, హోటళ్లలో కాంపాక్ట్ ఫ్లోరోసెంట్, ఎల్ఈడీ లైట్లనే వాడాలి.
- ఏసీలు, కూలర్లు మీ పని వేళలకు ఒక గంట తరువాత ఆన్ చేసి ఒక గంట ముందుగా ఆఫ్ చేయండి.
- హోటళ్ల, లాడ్జీలు, వేడినీటి కోసం సౌరశక్తితో పని చేసే వాటర్ హీటర్లనే వాడండి. వీలైనంత వరకు ఏసీలు బదులు ఫ్యాన్లు వాడండి. ఏసీలు, ట్యూబ్‌లైట్లు, బల్బులు తరచుగా శుభ్రం చేసుకోవాలి.
- కంప్యూటర్లు, సెల్‌ఫోన్లు, లాప్‌టాప్‌లు ఛార్జింగ్ పూర్తి కాగానే ఛార్జర్లు తొలగించాలి.
- కార్పొరేట్ సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల పనివేళలు అయిన వెంటనే ఫ్యాన్లు, లైట్లు, ఏసీలు తప్పనిసరిగా ఆఫ్ చేయాలి.

విద్యార్థులకు...

- క్లాస్ పూర్తి కాగానే రూంలోని లైట్లు, ఫ్యాన్లు, ఏసీలు ఆపివేయాలి.
- పాఠశాలల్లో వీలైనంత వరకు సహజమైన వెలుతురు, గాలి వచ్చేలా చూడాలి.
- వీలైన చోట్ల సీఎఫ్ఎల్ బల్బులు, ఎల్ఈడీ బల్బులు, స్లిమ్ ట్యూబ్ లైట్లనే వాడండి.
- ట్యూబ్‌లు, ఫ్యాన్‌లను తరచుగా శుభ్రం చేస్తే కాంతివంతంగా ఉంటా యి. ఏసీలు తప్పనిసరైతే వాడండి.
- కంప్యూటర్లు వాడకం పూర్తికాగానే స్విచ్ ఆఫ్ చేయాలి లేదా స్లీప్ మోడ్‌లో ఉంచండి.
- పర్యావరణ పరిరక్షణ, విద్యుత్ పొదుపు ప్రతి ఒక్కరి బాధ్యత ప్రతి విద్యార్థితో ప్రతిజ్ఞ చేయించండి.
- విద్యుత్ పొదుపును ప్రతి విద్యార్థి పాఠశాలలో, ఇంట్లో తప్పక పాటించే విధంగా చూడండి.

పరిశ్రమదారులకు...

- అవసరాలకు తగిన మోటరును లోడ్ తగినంత దగ్గరగా అమర్చాలి. క్రమం తప్పకుండా చక్రాలకు కందెన వేయండి. అరిగిన బేరింగ్‌లను మార్చండి.
- మోటర్ల టెర్మినల్స్‌కు షంట్ కెపాసిటర్లను అమర్చాలి. మోటర్లు, పుల్లీలను బెల్టులను గట్టిగా బిగించాలి.
- యంత్రాలకు పనిలేనప్పుడు వాటిని ఆపండి. భోజన వేళలు, షిఫ్టులు మారే సమయంలో యంత్రాలు, ఫ్యాన్లు, అవసరం లేని లైట్ల స్విచ్ ఆఫ్ చేయాలి.
- సీలింగ్ ఫ్యాన్ల కన్నా, ఎక్కువ ఎత్తులో ఎగ్జాస్ట్ ఫ్యాన్లు ఏర్పాటు చేసి వాడాలి.
- ఏసీలు ఆఫీసు వేళల కన్నా గంట తర్వాత ఆన్ చేసి సాయంత్రం ఒక గంట ముందు ఆఫ్ చేయాలి. వీలైతే ఏసీలకు బదులు ఫ్యాన్లు వాడండి. ఐఎస్ఐ, స్టార్ రేటెడ్ మార్కు గల పరికరాలనే వాడండి.
- పరిశ్రమల్లో ఇతర కారణాల వల్ల వృథా అయ్యే విద్యుత్‌ను ఎప్పటి కప్పుడు సరిచూసుకోవాలి. ఇందుకోసం సర్టిఫైడ్ ఎనర్జీ ఆడిటర్స్ సలహాలు తీసుకోవాలి.

వ్యవసాయదారులకు...

- నీటి పంపుల సామర్థ్యాన్ని బట్టి మాత్రమే మోటర్లను అమర్చుకోవాలి.
- మోటర్లు, సబ్‌మెర్సిబుల్ పంపులను ఎల్లప్పుడూ కండిషన్‌లో ఉంచాలి.
- త్రీఫేజ్ మోటర్‌కు టెర్మినల్స్‌కు సరైన రేటింగ్ గల కెపాసిటర్‌ను అమర్చితే కరెంటు వాడకం తగ్గి, మోటరు చాలా కాలం ఉంటుంది.
- ఎక్కువ నీరు తోడేందుకు, గట్టి పీ.వీ.సీ పైప్‌లనే వాడాలి. తమ సభ్యతను బట్టి తగిన పంటలు వేసుకోవాలి. సెక్షన్, డెలివరీ పైపులకు ఎక్కువ జాయింట్లు, బెండ్లు లేకుండా చూసుకోవాలి.
- ఐఎస్ఐ మార్కు గల పంప్ సెట్లనే కొని తక్కువ ఘర్షణ గల ఫుట్ వాల్వులనే వాడాలి.
- డెలివరీ పైప్‌ను భూమి ఉపరితలం నుంచి రెండు అడుగుల ఎత్తులో అమర్చుకోవాలి.

అన్ని వర్గాలకు

సమన్యాయం



సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం మహమూద్ అలీ

- ప్రజా సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి
- రాష్ట్రాభివృద్ధికి ఎన్నో అద్భుత పథకాలు
- నిజాం కాలంలోనూ లేనివి సైతం అమలు
- మైనార్టీల అభ్యున్నతిపై ప్రత్యేక శ్రద్ధ
- ఉర్దూ భాషాభివృద్ధి పాఠశాలలు ఏర్పాటు
- మసీదులు, శ్మశానవాటికల పునరుద్ధరణకు సర్కార్ నిధులు
- షాదీముబారక్, రంజాన్‌కు బట్టల పంపిణీతో కేసీఆర్‌కు రుణపడిన మైనార్టీలు
- డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి
- కొడంగల్‌లో ఇమాం, మౌజంలకు గౌరవ వేతనాల చెక్కుల పంపిణీ

కొడంగల్, నమస్తే తెలంగాణ : మైనార్టీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధను చూపెడుతూ, అభివృద్ధికి ఎన్నో అద్భుత పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని కేఎస్‌వీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఇమాం, మౌజంలకు సీఎం ప్రకటించిన గౌరవ వేతనాలకు సంబంధించి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ పోరాటానికి కేసీఆర్ ప్రాణాలను అర్పించేందుకు సిద్ధపడ్డారని, ఆయన త్యాగానికి కాంగ్రెస్ పార్టీ తెలంగాణను ప్రకటించిందన్నారు. 1920లో కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణ, ఆంధ్రా రెండు రాష్ట్రాలను ఒప్పందంపై విలీనం చేయడం జరిగిందని, 5 ఏండ్లు తెలంగాణ వ్యక్తి సీఎంగా, మరో 5 ఏండ్లు ఆంధ్రా వ్యక్తి సీఎంగా వ్యవహరించాలనే ఒప్పందం ప్రకారం రెండు రాష్ట్రాలను విలీనం చేశారు. కానీ ఏనాడూ తెలంగాణ వ్యక్తులకు అధికారాన్ని కట్టబెట్టలేదని, టీడీపీ, కాంగ్రెస్ పార్టీలు సీమాంధ్రకే మద్దతు పలికినట్లు డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏ విధంగా కొల్లగొట్లాలనే పన్నాగాన్ని పండారని, ఏనాడూ తెలంగాణ ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.

టీడీపీ, కాంగ్రెస్ పార్టీలు 40 ఏండ్లుగా పాలన చేపట్టగా ఏనాడూ ఎటువంటి సంక్షేమ పథకాలను చేపట్టలేదని, గతంలో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ ఉంటే దాన్ని కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత 12 శాతం రిజర్వేషన్ అములు చేపట్టేందుకు ముందుకు వచ్చినట్లు పేర్కొన్నారు. సీఎం తెలంగాణ సంరక్షడిగా ఉంటూ ప్రత్యేక తెలంగాణ సాధనకు కోసం 14 రోజులు ఆమరణ దీక్ష చేపట్టినట్లు తెలిపారు. ఆయన చేపట్టిన దీక్షతో నేడు తెలంగాణ ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవనం కొనసాగించుకొని, మన నీళ్లు, మన ఉద్యోగాలు, మన నిధులు అన్నట్లుగా పాలన చేపట్టుకోవడం జరుగుతుందన్నారు సీఎం అన్ని వర్గాల వారికి సమన్యాయాన్ని ప్రకటిస్తూ, వారి వారి అభివృద్ధికి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి వారి మనుగడకు పాటుపడుతున్నట్లు తెలిపారు. నిజాం కాలంలో మైనార్టీ అభివృద్ధి అంతగా జరగలేదని, అంతకంటే పదిరెట్లు అధికంగా సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలను అందిస్తూ మైనార్టీ అభివృద్ధికి పాటుపడుతున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో 204 మైనార్టీ సంక్షేమ గురుకులలను ఏర్పాటు చేసి ఉర్దూ విద్యకు తోడ్పటును అందిస్తున్నట్లు తెలిపారు. విదేశాల్లో ఉన్నత చదువులు చేపట్టుకునేందుకుగాను ప్రత్యేకించి నిధులను మంజూరు చేస్తున్న ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.

నిజాం కాలంలో కూడా లేనటువంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, తెలంగాణను దేశం అనుసరించే స్థాయికి తీసుకురావడం కేవలం కేసీఆర్‌తోనే సాధ్యపడిందన్నారు. మసీదులు, శ్మశానవాటిక అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకునేందుకు ప్రభుత్వం తరపున ముస్లింలకు నూతన దుస్తులు, ఇఫ్తార్ విందులను అందించడం కేవలం టీఆర్ఎస్ ప్రభుత్వానికే సాధ్యపడిందన్నారు. రాష్ట్రంలో 24 గంటల విద్యుత్ సరఫరాను అందిస్తున్న ఘనత దేశం మొత్తంలో తెలంగాణ రాష్ట్రానికే దక్కిందన్నారు. కొడంగల్‌లో ముసిం వెల్ఫేర్ కాంప్లెక్స్ నిర్మాణానికి నిధులు కావాలంటే వెంటనే రూ.25లక్షలు మంజూరు చేయడం జరిగిందని, ఇంకా కావాలంటే రూ.50లక్షలు మంజూరు చేసేందుకు సీఎం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అనంతరం నియోజకవర్గ పరిధిలో మొత్తం 102 మంది ఇమాం, మౌజంలకు నెలకు రూ.వెయ్యి చొప్పున ఏడాదికి చెందిన రూ.12లక్షల చెక్కును పంపిణీ చేశారు. గౌరవ వేతనాన్ని అందుకున్న లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేస్తు, కేసీఆర్ పాలన ఎల్లప్పుడు కొనసాగాలని ఆ భగవంతున్ని ప్రార్థించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం నరేందర్‌రెడ్డి, రాష్ట్ర వర్ బోర్డు చైర్మన్ సలీం, మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్‌రెడ్డి, జేసీ సంధ్యారాణి, సర్పంచ్ వెంకట్‌రెడ్డి దేశ్‌ముఖ్, ఎంపీపీ కన్నం దయాకర్‌రెడ్డి, ఉప సర్పంచ్ గౌసన్, మాజీ ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కృష్ణ, ఎంపీటీసీ భాస్కర్, టీఆర్ఎస్ నాయకులు, తహసీల్దార్ వెంకటేష్, ఎంపీడీవో వీరబ్రహ్మాచారి, నియోజకవర్గ పరిధిలోని ఇమాం, మౌజంలతో పాటు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

వైభవోపేతంగా శ్రీవారి ధనుర్మాస పూజలు



ఆలయంలో గీతాపారాయణం చేస్తున్న పూజారి



భక్తులకు శఠగోపం పెడుతున్న పూజారి

ఘనంగా పాశురాల పఠనం

ఉత్సాహంగా పాల్గొన్న భక్తులు

14 గోదాదేవి కల్యాణం

పాల్గొనే వారు పేర్లు నమోదు చేసుకోండి

కొడంగల్, నమస్తే తెలంగాణ : తిరుపతి వెళ్లలేని భక్తులు కొడంగల్ శ్రీనివాసుడిని దర్శించుకుని తిరుమలలో ఆ దేవదేవుడిని దర్శించుకున్న ఆనందాన్ని పొందుతారు కాబట్టి కొడంగల్ శ్రీ మహాలక్ష్మి వేంకటేశ్వరస్వామి దేవాలయం పేదల తిరుపతిగా, రెండవ తిరుపతిగా వెలుగొందుతుంది. తిరుమలలో ఏడుకొండలవాడి వైభవం ఎంతో ఇక్కడి శ్రీనివాసుడికి కూడా అంతే ప్రాశస్త్యం ఉండటం వల్ల కొడంగల్ బాలాజీని దర్శించుకునేందుకు స్థానిక చుట్టుప్రక్కల భక్తులే కాకుండా తెలంగాణలోని సుదూర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకుని పునీతులౌతున్నారు. వైఖానస ఆగమశాస్త్ర పద్ధతిలో విశిష్టపూజలే కాకుండా నిత్య పూజలు, దేవాలయ వాతావరణం కూడా తిరుమలను పోలి ఉండటం, కొడంగల్ శ్రీనివాసుడికి నిత్యపూజలు చేస్తున్న ఎన్ఏకే సుందరవరదా భట్టాచార్యులు ప్రస్తుతం తిరుమలలో ప్రధాన అర్చకత్వాన్ని చేపడుతుండడం, ఆయన ఆధ్వర్యంలోనే నేటికీ కొడంగల్ బాలాజీకి నిత్య పూజలు కొనసాగుతుండంతో తెలంగాణ తిరుమలగా ప్రఖ్యాతి చెందింది. నేటికీ స్వామివారికి నిర్వహించే బ్రహ్మోత్సవాలలో సాక్షాత్తు ఆ తిరుమలేశుడు ధరించిన మేల్‌సాత్ కీల్‌సాత్ వస్త్రాలు అందుకోవడం ఆలయ ప్రత్యేకత. బ్రహ్మోత్సవాలలో నిర్వహించే గరుడోత్సవం నాడు మేల్‌సాత్ కీల్‌సాత్ వస్త్రాలతో స్వామివారిని అలంకరించడం అనాదిగా వస్తున్న ఆలయ ఆచారం. ఆరోజున సాక్షాత్ తిరుమలేశుడే కొడంగల్‌లో కొలువైనట్లుగా భక్తుల భావించి స్వామిని దర్శించుకుని జన్మధన్యమైందనే భక్తి భావనతో ఉప్పొంగి పోతారు. ధనుస్రంకమనను పురస్కరించుకుని గత 20 రోజులుగా స్వామివారి ఆలయంలో కొనసాగుతున్న ధనుర్మాస పూజలతో ఆలయ ప్రాంగణం భక్తుల దర్శనాలతో కళకళలాడుతుంది. తెల్లవారుజామున శ్రీవారిని ఉ.వే.వే ధరూరి శ్రీనివాసాచార్యులు గానించే తిరుప్పావై పారాయణంతో శ్రీస్వామివారిని మేల్కొలిపి ఆలయ అర్చకులు స్వామివారికి విశిష్టపూజలు నిర్వహించి, ప్రత్యేకంగా స్వామివారి అలంకరణ చేయడంతో ఆ సుందరమూర్తిని దర్శించుకునేందుకు భక్తులు చలిని కూడా లెక్కచేయకుండా తెల్లవారుజామునే ఆలయానికి చేరుకుని స్వామిని దర్శించుకుని తరిస్తున్నారు. జనవరి 14న మకర సంక్రాంతిని పురస్కరించుకుని ఆలయంలో గోదాదేవి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తారు. అమ్మవారి కల్యాణ మహోత్సవంలో పాల్గొనదలిచే భక్తులు ముందస్తుగా ఉత్సవ రుసుమును చెల్లించి తమతమ గోత్రనామాలను నమోదు చేయించుకోవాలని ఆలయ ధర్మకర్తలు తెలుపుతున్నారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగ బుధవారం అర్చకులు శ్రీనివాసాచార్యుల ఆధ్వర్యంలో తిరుప్పావై పారాయణం, భగవత్ గీతా పారాయణం వంటి భక్తి కార్యక్రమాలు జరిగాయి. అనంతరం పాల్గొన్న భక్తులు స్వామివారి పొంగలి ప్రసాదాన్ని అందుకుని తరించారు.

సావిత్రీబాయి పూలే ఆశయ సాధనకు పాటుపడుదాం



అంబేద్కర్ కూడలిలో పూలే జయంతిని నిర్వహిస్తున్న నాయకులు



బొంరాస్‌పేట పాఠశాలలో పూలేకు నివాళులు అర్పిస్తున్న ఎంఈఓ, ఉపాధ్యాయులు



రేగడిమైలారంలో పూలే జయంతిని జరుపుకుంటున్న ఉపాధ్యాయులు

కొడంగల్, నమస్తే తెలంగాణ : సావిత్రీబాయి పూలే మహిళాభివృద్ధికి ఎంతగానో తోడ్పాటును అందించారని, మహిళా చదువు పట్ల కృషి చేయడం జరిగిందని యూత్ కాంగ్రేస్ నాయకులు కృష్ణంరాజు సావిత్రీబాయి పూలే సేవలను కొనియాడారు. బుధవారం యూత్ కాంగ్రేస్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే 187వ జయంతిని జరుపుకున్నారు. పూలే జయంతిని పురస్కరించుకుని స్థానిక అంబేద్కర్ కూడలిలో ఆమె చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు సమర్పించి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఆనాటి సమాజపు కట్టుబాట్లను, బ్రాహ్మణవాద సాంప్రదాయాలను, ఆధిపత్య వర్గాలను దిక్కరించి భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా పాఠశాలలను ప్రారంభించిన మహోన్నత వ్యక్తిగా కొనియాడారు. దళితులు, స్త్రీ విద్యా వ్యాప్తికి కృషి ప్రారంభించే నాటికి ఆమె వయస్సు 18 ఏండ్లు మాత్రమేనని, ఆమె జీవితకాలంలో మొత్తం 52 పాఠశాలలను ప్రారంభిచండం జరిగిందన్నారు. మానవ హక్కుల గరించి ఇతర సామాజిక సమస్యల గురించి స్త్రీలను చైతన్యపరచడానికి 1852లో మహిళా సేవా మండలి అనే మహిళా సంఘాన్ని కూడా స్థాపించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాశీనాథ్, అశోక్, కే.సాయిలు, రాజునాయక్, శంకర్‌నాయక్, బస్సప్ప, జీ. సాయిలు, వెంకటయ్య, సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల హెచ్‌ఎం చంద్రశేఖర్‌తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బొంరాస్‌పేట

భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను బుధవారం మండలంలో ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో, ఎంఆర్‌సీ కార్యాలయంలో ఎంఈఓ రాంరెడ్డి, మహిళా ఉపాధ్యాయులు మాధురి, భారతి, నీలవేణి, దేవిక, రేగడిమైలారం ఉన్నత పాఠశాల హెచ్‌ఎం వెంకటేశ్, బాలికల ప్రాథమికోన్నత పాఠశాల హెచ్‌ఎంలు అనిల్, లక్ష్మణ్‌నాయక్, ఉపాధ్యాయురాళ్లు లక్ష్మి, ఉమాదేవి, శ్రీప్రియ, అనురాధ, కొత్తూరు యూపీఎస్ హెచ్‌ఎం వెంకటేశ్, అంగన్‌వాడీ టీచర్లు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. బాలికలకు విద్య కోసం మొదటి సారిగా బాలికల కోసం పాఠశాలను స్థాపించారని, తదనంతరం దేశంలో 52 బాలికల పాఠశాలలను ఏర్పాటు చేసి వారికి విద్యను నేర్పిందని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సం ఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతు బాంధవుడు సీఎం కేసీఆర్

దౌల్తాబాద్ : కొడంగల్ నియోజవర్గంలో వెనుకబడిన దౌల్తాబాద్ మండల అభివృద్ధి టీఆర్ఎస్ హయాంలోనే జరుగుతుందని మాజీ జడ్పీటీసీ మోహన్‌రెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు ప్రమోద్‌రావు అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రూ.7 కోట్లతో దౌల్తాబాద్ పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా తీర్చిదిద్దుట, మిషన్ భగీరథ పథకం ద్వారా రూ.16 కోట్లతో ఇంటింటికీ తాగునీరు అందించాలనే లక్ష్యంతో పనులు చేపట్టడం జరిగిందన్నారు.సీఎం కేసీఆర్ రైతులకు నిరంతరం 24 గంటలు విద్యుత్ సరఫరా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు.వృద్ధులకు, వితంతువులకు, గీత కార్మికులకు, బీడీ కార్మికులకు, చేనేత కార్మికులకు పింఛన్ పథకంతో పాటు వికలాంగులకు కూడా రూ.1500 పింఛన్ ఇస్తుందన్నారు.నిరుపేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు.దౌల్తాబాద్ మండలానికి రావల్‌పల్లి-మద్దూర్, దౌల్తాబాద్-కోస్గీ డబుల్ రోడ్డు పనులు జరుగుతున్నాయని, దౌల్తాబాద్ మండలంలో విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని జూనియర్ కళాశాలను మంజూరు చేయడం జరిగిందన్నారు.గతంలో ఏ ప్రభుత్వం చేయని సంక్షేయ పథకాలను టీఆర్ఎస్ ప్రభుత్వం చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు భగవంత్, టీఆర్ఎస్ మండల నాయకులు మల్లేశం, గుండేపల్లి మాజీ సర్పంచ్ నర్సప్ప తదితరులు పాల్గొన్నారు.

బాలికల విద్యతోనే సమాజం అభివృద్ధి



పరుపులను పంపిణీ చేస్తున్న ఎంపీపీ మంగమ్మ

బొంరాస్‌పేట : ఆశ్రమ పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థినులు సద్వినియోగం చేసుకుని, బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదుగాలని ఎంపీపీ మంగమ్మ అన్నారు. బుధవారం మండలంలోని బొట్లవాని తండా గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినులకు ప్రభుత్వం అందజేసిన పరుపులను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ బాలికల విద్యాభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, వారికి కావాల్సిన అన్ని సౌకర్యాలను కల్పిస్తుందని అన్నారు. బాలికలు ఉన్నత చదువులు చదివితే మంచి ఉద్యోగావకాశాలు ఉంటాయని, చదువును మధ్యలోనే ఆపేయకుండా ఉన్నత చదువులు చదువాలని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దేశ్యానాయక్, సర్పంచ్ లక్ష్మి, ఎంపీటీసీ మోతీబాయి, హెచ్‌ఎం సబితారాణి, ఉపాధ్యాయులు శరణప్ప, సురేశ్ పాల్గొన్నారు.



బొంరాస్‌పేట :అఖిల భారత యాదవ సంఘం జిల్లా నాయకులు బుధవారం హైదరాబాద్‌లో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డికి ఘన సన్మానం



ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు,కార్యకర్తలు

బొంరాస్‌పేట : మండలానికి చెందిన యువకులు బుధవారం ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డిని, మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్‌ను సన్మానించారు. బుధవారం ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి మండల కేంద్రానికి చెందిన వెంకట్‌గౌడ్ ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులను పలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీని, ముద్దప్పను యువకులు అనంత్‌గౌడ్, రవిచారి, రామక్రిష్ణగౌడ్, నరేందర్‌సాగర్ తదితరులు శాలువ కప్పి, పూలమాలలతో సన్మానించారు. మండల కేంద్రంలో యువకులు టీఆర్ఎస్ పార్టీకి అండగా ఉన్నారని, టీఆర్ఎస్ యూత్ కమిటీని నియమించి ప్రోత్సహించాలని యువకులు కోరగా త్వరలోనే వేద్దామని ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు. వారి వెంట మండల రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ మహేందర్‌రెడ్డి, టీఆర్ఎస్వీ జిల్లా సమన్వయకర్త కోట్ల మహిపాల్, టీఆర్ఎస్ నాయకులు మధుయాదవ్, భాస్కర్, నారాయణరెడ్డి, రామక్రిష్ణయాదవ్, నరేశ్‌గౌడ్, బసిరెడ్డి పాల్గొన్నారు.

ఈనెల 12న లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

కొడంగల్, నమస్తే తెలంగాణ : సంక్రాంతిని పురస్కరించుకుని ఈనెల 12న లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రంగవల్లి పోటీలను నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ ఆఫ్ కొడంగల్ అధ్యక్షులు, పట్టణ సర్పంచ్ వెంకట్‌రెడ్డి దేశ్‌ముఖ్, కార్యదర్శి మురారివాశిష్టలు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని కొడంగల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రంగవల్లి పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంక్రాంతి పండుగ అనగానే మహిళలు తమతమ వాకిళ్లను రంగవల్లితో తీర్చిదిద్దుకునేందుకు సిద్ధపడుతుంటారు. ఇందుకు గాను కొత్త రకం ముగ్గులను నేర్చుకునేందుకు పోటీ పడుతుంటారు. వీరి ఆసక్తికి అనుగుణంగా ఉత్సాహాన్ని కలిగించే విధంగా, తెలంగాణ సంస్కృతిని తట్టిలేపే ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముగ్గుల పోటీలు స్థానిక శ్రీ మహాలక్ష్మి వేంకటేశ్వరస్వామి దేవాలయ ఆవరణలో జరగనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల మహిళలు తమతమ పేర్లను నమోదు చేసుకోవాలని ఇందుకుగాను సెల్ నం.9441566051ను సంప్రదించాలని కోరారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు కన్సోలేషన్ బహుమతులు అందించనున్నట్లు పేర్కొన్నారు.



కొడంగల్, నమస్తే తెలంగాణ : మాతృ వియోగం చెందిన టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోడల రాంరెడ్డిని ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, ఎంపీటీసీలు ఏన్గుల భాస్కర్, మధుసూదన్ యాదవ్‌లు పరామర్శించి, సంతాపాన్ని తెలిపారు.

పరిగి

ntnews.com ntvikarabad.com

నత్తనడకన రోడ్డు నిర్మాణ పనులు

■ రెండేండ్లుగా సా..గుతున్న పరిగి వయా నస్కల్ - వికారాబాద్ రోడ్డు పనులు ■ కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో వాహనదారుల తిప్పలు



నిలిచిపోయిన పరిగి- నస్కల్ డబుల్ రోడ్డు నిర్మాణ పనులు

పరిగి రూరల్ : రెండు సంవత్సరాలు గడిచినా పరిగి వయా నస్కల్-వికారాబాద్ డబుల్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తికాకపోవడంపై వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కంకర చాలాచోట్ల తేలడంతో తిప్పలు తప్పడం లేదు. ఆర్అండ్‌బీ అధికారుల అలసత్వం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో రోడ్డు పనులకు మోక్షం లేకుండా పోయిందంటూ ప్రజలు మండిపడుతున్నారు. తొమ్మిది నెలల్లో పూర్తి చేయాల్సిన పనులకు అధికారులు రెండుసార్లు గడువు పెంచినా కాంట్రాక్టర్ మాత్రం ఇష్టారీతిన రోడ్డు పనులు కొనసాగిస్తూ జాప్యం చేస్తున్నారని ప్రజాప్రతినిధులు, వాహనదారులు ఆరోపిస్తున్నారు. పరిగి నుంచి వికారాబాద్‌కు వెళ్లేవారు నిత్యం దుమ్ము,ధూళిలో ప్రయాణం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. రోడ్డుపైన నిత్యం వందలాది వాహనాలు వెళ్తుండటంతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న పంట పొలాలపైన దుమ్ము పడటంతో పత్తిపంటకు తీవ్రనష్టం కలుగుతున్నదని రైతులు వాపోతున్నారు. పరిగి నుంచి నస్కల్ గ్రామ శివారు గొట్టిముక్కల గేట్ వరకు 12 కిలోమీటర్ల దూరం సింగిల్‌గా ఉన్న రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చేందుకు ప్రభుత్వం 2016 సంవత్సరం జనవరిలో ఏడు కోట్లు మంజూరు చేసింది. అప్పట్లో టెండర్ ద్వారా రోడ్డు పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ రెండు సంవత్సరాలు గడుస్తున్నా నేటి వరకు పనులు పూర్తి చేయలేదు. రోడ్డును డబుల్ బీటీ రోడ్డుగా మార్చేందుకు ప్రభుత్వం తొమ్మిది నెలల గడువు మాత్రమే ఇవ్వగా పలు కారణాలు చూపి గడువును రెండుసార్లు పెంచుకున్నాడు. రోడ్డు నిర్మాణం పనులు గత సెప్టెంబర్ చివరినాటికి పూర్తి చేయాల్సిన ఉండగా నేటి వరకు కేవలం 60శాతం పనులు మాత్రమే పూర్తి చేశారు. పలుమార్లు ప్రజాప్రతినిధులు ఆర్అండ్‌బీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా లాభం లేకుండా పోయింది. రోడ్డు నిర్మాణ పనులను నిర్లక్ష్యం చేస్తున్న అధికారులు, కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని మరో గుత్తేదారుకు పనులు అప్పగించి త్వరగా పనులు పూర్తి చేయాలని ప్రజలు, వాహనాదారులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే అధికారులు, కాంట్రాక్టర్‌పై జిల్లా కలెక్టర్, మంత్రికి ఫిర్యాదు చేస్తామని పేర్కొంటున్నారు.

రెండు ఏండ్లు గడిచినా పూర్తి కాలేదు..

-మేడిద రాజేందర్, పరిగి మండల రైతు సమన్వయ సమితి కో-ఆర్డినేటర్



తొమ్మిది నెలల్లో పూర్తి చేయాల్సిన పరిగి-వికారాబాద్ డబుల్ రోడ్డు పనులు రెండు సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ పూర్తి కాలేదు. త్వరగా పూర్తి చేయాలని పలుమార్లు మండల సర్వసభ్య సమావేశాల్లో ఆర్అండ్‌బీ అధికారుల దృష్టికి ప్రజాప్రతినిధులు తీసుకెళ్లినా పట్టించుకోలేదు. రెండుసార్లు గడువు పెంచినా కాంట్రాక్టర్ పనులు పూర్తి చేయలేదు. నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు, కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని, మరో గుత్తేదారుకు పనులు అప్పగించి, త్వరగా పూర్తి చేసేలా ఉన్నతాధికారులు చొరవ చూపాలి.

అధికారులు పట్టించుకోవడం లేదు..

-సత్తయ్య, నస్కల్ ఉప సర్పంచ్



పరిగి-వయా నస్కల్ వికారాబాద్ రోడ్డులో ప్రయాణం చేయాలంటే దుమ్ము ధూళిలో వెళ్లాల్సి వస్తున్నది. రోడ్డు కంకర తేలి ప్రమాదకరంగా మారింది. జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే నరకయాతన పడాల్సిన దుస్థితి ఉంది. రోడ్డును త్వరగా బాగు చేయించాలని సంబంధిత అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు. ఈ విషయంలో ఉన్నతాధికారులు స్పందించి కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని, రోడ్డు పనులు త్వరగా పూర్తి చేసేలా చూడాలి.

'చట్టసభలలో మహిళలకు రిజర్వేషన్ కల్పించాలి'

పరిగి, నమస్తే తెలంగాణ : చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం పరిగిలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మహిళా ఉపాధ్యాయుల సన్మానసభకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే బాలికా విద్యను ప్రోత్సహించారని, ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎ.విజయమాల, పరిగి, దోమ ఎంఈవోలు కె.అంజిలయ్య, హరిశ్చందర్, ఉపసర్పంచ్ ఎదిరె పద్మ, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు లాల్‌కృష్ణప్రసాద్, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలేకు ఘన నివాళులు

పరిగి, నమస్తే తెలంగాణ :సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా పరిగిలో వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ అమరవీరుల క్రాస్‌రోడ్డులో జేఏసీ ఆధ్వర్యంలో జేఏసీ నియోజకవర్గ చైర్మన్ ఎం.నాగేశ్వర్, తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్రాములు, డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మొగులయ్య, ఎల్‌హెచ్‌పీఎస్ నాయకుడు గోవింద్‌నాయక్ తదితరులు నివాళులర్పించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.వెంకటయ్య, రవి, నజీర్, అంజిలయ్య, మంగమ్మ పాల్గొన్నారు.

దోమ మండలంలో..



దోమలో సీఐటీయూ ఆధ్వర్యంలో..

దోమ : సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని సామాజిక సేవ చేయాల్సిన అవసరం ఉందని జడ్పీటీసీ సరోజ అన్నారు. బుధవారం పూలే 187వ జయంతిని దోమ మండలం దిర్సంపల్లిలో అంబేద్కర్ యువజన సంఘం, దోమలో సీఐటీయూ నాయకులు వెంకట్‌రాములు ఆధ్వర్యంలో నిర్వహించారు. దిర్సంపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో జడ్పీటీసీ సరోజ, మండల విద్యాధికారి హరిశ్చందర్, స్థానిక సర్పంచ్ రాంచంద్రమ్మ, స్వేరోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఎంపీటీసీ సత్తయ్యగౌడ్, దోమ మండల శాఖ స్వేరో అధ్యక్షులు మొగులయ్య, యాదయ్య, బాలకృష్ణ, హన్మంతు, గంగయ్య, వెంకటయ్య పాల్గొని నివాళులర్పించారు.

పూడూరు మండలంలో..



పూడూరులో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

పూడూరు : పూడూరు మండలం మన్నెగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు శివకుమార్, హెచ్‌ఎం రత్న, పలు పాఠశాలల ఉపాధ్యాయులు అమర్‌నాథ్, కృష్ణారెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, శంకరయ్యగౌడ్, కృష్ణగౌడ్, జాఫర్, హన్మంత్‌రెడ్డి, బుచ్చిరెడ్డి తదితరులు ఉన్నారు.

కులకచర్ల మండలంలో..

కులకచర్ల : మండల పరిధిలోని పలుగ్రామాల్లో సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల ఆధ్వర్యంలో సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దళిత సంఘాల రాష్ట్ర నాయకులు రాములు, కులకచర్ల సర్పంచ్ జానకీరాం, మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ పీరంపల్లి రాజు, అసైన్‌మెంట్ కమిటీ సభ్యులు భరత్‌కుమార్, దళిత సంఘాల నాయకులు వెంకట్‌రాములు, వై.రాములు, బిచ్చయ్య, కులకచర్ల ఎంపీటీసీ మాలు కృష్ణగౌడ్, రాంచంద్రయ్య, జె.వెంకటయ్య, కె.వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యను అందించాలి



మాట్లాడుతున్న ఎంఈవో అబీబ్ హైమద్

కులకచర్ల : విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకు కృషి చేయాలని ఎంఈవో అబీబ్‌హైమద్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ప్రధానోపాధ్యాయులకు, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్‌లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధితో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడంలో ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలన్నారు. నాణ్యమైన విద్యను అందించినప్పుడే ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం ఏర్పడుతుందన్నారు. ఉపాధ్యాయులతో పాటు పాఠశాల కమిటీ చైర్మన్‌లు బాధ్యత తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్పీ వెంకటాచారి, ప్రధానోపాధ్యాయులు, పాఠశాలల విద్యాకమిటీ చైర్మన్‌లు, కులకచర్ల ఎంపీపీ అరుణ, మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, డీసీఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు భీంరెడ్డి తదితరులు హాజరయ్యారు.

ఉపాధ్యాయుల బదిలీల కోసం కృషి చేస్తాం



పూడూరులో పీఆర్‌టీయూటీఎస్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సంఘం సభ్యులు

పూడూరు : వచ్చే వేసవి సెలవుల్లో ఉపాధ్యాయుల బదిలీలు జరిగేలా పీఆర్‌టీయూ రాష్ట్ర కమిటీ కృషి చేస్తున్నదని సంఘం జిల్లా అధ్యక్షుడు శివకుమార్ అన్నారు. బుధవారం పూడూరు మండలం మన్నెగూడ హైస్కూల్ ఆవరణలో పీఆర్‌టీయూటీఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో సంఘం పక్షాన ముందుండి పోరాడుతమన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, రాష్ట్ర బాధ్యులు రాములు, హన్మంత్‌రెడ్డి, జహంగీర్, రత్న, జిల్లా బాధ్యులు అనిల్‌కుమార్, కిష్టయ్య, విజయ్‌కుమార్‌రెడ్డి, మండల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అమర్‌నాథ్, రాఘువేంద్రరెడ్డి, నర్సింహులు, నజీమొద్దీన్, అంజిలయ్య, శ్రీమాన్ నారాయణ, రవికుమార్, బుచ్చిబాబు, వేణుగోపాల్ ఉన్నారు.

రూ.56 లక్షలతో పరిగి బస్టాండ్ విస్తరణ పనులు



డిపో మేనేజర్‌కు నిధుల మంజూరు పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగి, నమస్తే తెలంగాణ : పరిగి బస్టాండ్ విస్తరణ పనులు 56లక్షలతో చేపట్టడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం పరిగిలోని బస్టాండ్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే నిధులను ఆర్టీసీ నిధులతో అనుసంధానించి 56లక్షలు రూపాయలతో అధునాతన సౌకర్యాలతో నిర్మించడం జరుగుతుందని పేర్కొన్నారు. అదనపు ప్లాట్‌ఫారాల నిర్మాణం, మినరల్ వాటర్ ప్లాంటు, మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ మేరకు నిధుల మంజూరు పత్రాలను డిపో మేనేజర్ మోహన్‌రావుకు అందించారు. అనంతరం పరిగి నుంచి వికారాబాద్‌కు నస్కల్ మీదుగా చేపడుతున్న డబుల్ రోడ్డు పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. పనులలో జాప్యం తగదని అన్నారు. త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బి.నారాయణరెడ్డి, నాయకులు వెంకటేష్, చిన్న నర్సింహులు, ఆనెం ఆంజనేయులు, జగన్, డి.అశోక్, వెంకటయ్య, సర్వర్, షాహెద్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఉచిత బస్ పాసులు

పూడూరు : సీఆర్‌పీ మహిళా సమాఖ్య, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీన మండల కేంద్రంలో దివ్యాంగులకు ఉచిత బస్‌పాసులు అందజేస్తామని ఏపీఎం కొమరయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాల్లోని దివ్యాంగులు తమ సదరమ్ సర్టిఫికెట్, ఆధార్ జిరాక్స్, రెండు ఫొటోలతో హాజరు కావాలన్నారు. అభ్యర్థులు పాస్ తీసుకోవడానికి రిజిస్ట్రేషన్ ఫీజు రూ.30 ఆర్టీసీ సంస్థకు చెల్లించాల్సి ఉంటుందన్నారు. వికలాంగుల ఉచిత పాస్ కోసం తప్పనిసరిగా సదరమ్ సర్టిఫికెట్ ఉన్నవారే మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో ఉదయం 10గంటలకు హాజరుకావాలన్నారు.

నేడు చౌడాపూర్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులకు సన్మానం

కులకచర్ల : మండల పరిధిలోని చౌడాపూర్ కాంప్లెక్స్ పాఠశాలల ఉపాధ్యాయులను చౌడాపూర్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సన్మానించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా చౌడాపూర్‌లో ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో 70మంది కాంప్లెక్స్ స్థాయి ఉపాధ్యాయులు పాల్గొంటారని అన్నారు.

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00

SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00

శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00

విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

SVC ప్రతిమా - కరీంనగర్

SVC దేవి - జనగాం

SVC రామకృష్ణ - షాద్‌నగర్

SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా

రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీ శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల- ములుగు
బాలాజీ- చేర్యాల్
వెంకటేశ్వర- ఏటూరునాగారం
సూర్యా కళామందిర్- నెక్కొండ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా- కమలాపురం
(ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా

వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా

తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఏసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ
మహేశ్వరి- రాయికల్
సారథి పిక్చర్‌ప్యాలేస్- కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా

విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా

తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
లక్ష్మి - కొస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా

వెంకటేశ్వర- మిర్యాలగూడ
2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
వెంకటేశ్వర - పెబ్బేరు
తారసినిమా - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచర్ల
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా

మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల-సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల- భైంసా

మెదక్ జిల్లా

సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా

సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా

పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివ - కొప్పల్
సవిత- దేసాయి క్యాంప్
అపర్ణ- మాన్వి
ఆనంద్- దేవదుర్గ్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00

INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
10.00, 1.40, 4.15, 7.20, 10.40

INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ
9.30, 12.15, 4.30, 7.30, 10.30

PVR పివిఆర్ - బంజారాహిల్స్
10.15, 7.45, 11.00PM

PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్
10.00, 1.05, 4.10, 7.15, 10.20

PVR పివిఆర్ -పంజాగుట్ట
10.05, 1.25, 4.20, 7.55, 10.50

PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00

BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
11.30, 1.30, 7.45, 10.45PM

BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
10.00, 4.15, 7.30, 10.30PM

Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి
10.30, 1.20, 4.20, 7.20, 10.10

TIVOLI టివోలి - సికింద్రాబాద్
1.50, 7.50, 10.40 PM

MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
11.00, 1.45,4.45, 7.45, 10.45PM

ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి
10.30, 4.30, 7.20, 10.20PM

Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి
10.15, 1.50, 4.30, 7.15, 10.45

Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి
9.45, 1.10, 3.55, 7.55, 10.15

ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
11.15, 2.00, 6.00PM

Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్
11.20, 1.20, 4.10, 7.50, 10.00

Cinetown సినీటౌన్ - మియాపూర్
11.00, 6.00, 9.15PM

ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ- మూసాపేట్
11.30, 2.30, 6.30, 9.30 PM

ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్
10.30, 1.40, 4.20, 7.30, 10.20PM

MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
1.30, 4.30, 7.30, 11.00PM

ASIAN RADHIKA రాధిక- కాప్రా
10.45, 1.40, 7.35, 10.15PM

ASIAN M CUBE - అత్తాపూర్
10.45, 1.40, 4.20, 7.35, 10.10PM

T తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్
11.00, 6.00, 9.15 PM

ASIAN SHAH షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
2.15PM, 9.15 PM

ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ

GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్

ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్
11.00, 2.00, 6.00, 9.00

మెగా - దిల్‌సుఖ్‌నగర్
11.15, 2.15, 6.15, 9.15

శ్రీరాములు - మూసాపేట్
11.30, 2.30, 6.30, 9.30

శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి
11.15, 2.15, 6.15, 9.15

SVR'S శివశక్తి - కాప్రా
11.00, 2.00, 6.00, 9.00

భుజంగ - జీడిమెట్ల
11.00, 2.00, 6.00, 9.00

గోకుల్ - ఎర్రగడ్డ
11.15, 2.15, 6.15, 9.15

శ్రీలత - ఆర్.సి.పురం
11.15, 2.15, 6.15, 9.15

శ్రీకృష్ణ - ఉప్పల్
11.15, 2.15, 6.15, 9.15

లక్ష్మి కళామందిర్ -అల్వాల్
11.30, 2.30, 6.30, 9.30

సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్
11.00, 2.00, 6.00, 9.00

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
11.00, 2.00, 6.00, 9.00

పద్మావతి - కాచిగూడ
11.15, 2.15, 6.15, 9.15

సుష్మ - వనస్థలిపురం
11.15, 2.15, 6.15, 9.15

గెలాక్సీ - టోలిచౌకి
11.00, 2.00, 6.00, 9.00

సాయిరంగ - మియాపూర్
11.00, 2.00, 6.00, 9.00

BR హైటెక్ - మాదాపూర్
11.00, 2.00, 6.00, 9.00

భ్రమరాంభ - కూకట్‌పల్లి
11.30, 2.30, 6.30, 9.30

ASIAN స్వప్న 70 - కాటేదాన్
11.15, 2.15, 9.00PM

సంతోష్ - ఇబ్రహీంపట్నం
11.00, 2.00, 6.00, 9.00

SV సినీపార్క్ - పటాన్‌చెరు
11.00, 2.00, 6.00, 9.00

వెంకటేశ్వర - మేడ్చల్
11.00, 2.00, 6.00, 9.00

జగదాంబ - ఘట్‌కేసర్
11.00, 2.00, 6.00, 9.00

గణేష్ - శంషాబాద్
11.00, 2.00, 6.00, 9.00

వైజయంతి - నాచారం
11.00, 2.00, 6.00, 9.00

కృష్ణ సినిమా - నాగారం
11.00, 2.00, 6.00, 9.00

శివరంజని - ఇస్నాపూర్
11.00, 2.00, 6.00, 9.00

జ్యోతి - ఐడిఎ బొల్లారం
11.00, 2.00, 6.00, 9.00

కృష్ణ సినిమా - అలియాబాద్
11.00, 2.00, 6.00, 9.00

రేపటి నుండి

సూపర్- బాలాపూర్
కళ్యాణి మూవీ మ్యాక్స్ - బోయిన్‌పల్లి
విమల్- బాలానగర్
శ్రీదేవి- చిలకలగూడ
అంబ- మెహదీపట్నం

పాంబండ ఆలయంలో శివదీక్షలు ప్రారంభం



కులకచర్ల : మండల పరిధిలోని బండవెల్కిచర్ల పాంబండ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శివదీక్షలు ప్రారంభమయ్యాయి. 41 రోజుల పాటు దీక్షలు నిర్వహించి శ్రీశైలం వెళ్లి దీక్షలను విరమిస్తారు. దీనికిగాను మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని దేవాలయాల్లో శివస్వాముల మాలధారణ స్వాములతో 41రోజుల పాటు శివపార్వతులకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. గురువారం కులకచర్ల మండలంలో పలువురు శివ మాలలు ధరించనున్నారు.

మహిళల అభివృద్ధే దేశ అభివృద్ధి

-ఎమ్మెల్యే వై.అంజయ్యయాదవ్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

షాద్‌నగర్ టౌన్ : మహిళలు అన్ని రంగాలలో రాణించి అభివృద్ధి సాధించాలని, మహిళల అభివృద్ధే దేశ అభివృద్ధి అని ఎమ్మెల్యే వై.అంజయ్యయాదవ్ అన్నారు. పట్టణంలోని శివదత్తా గార్డెన్‌లో బుధవారం ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన సొసైటీ ట్రెయినింగ్ ఫర్ ఎంప్లాయిమెంట్ ప్రమోషన్(స్టెప్) ఆధ్వర్యంలో కౌశల్ మేళా, జాబ్‌మేళా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదన్నారు. మహిళలు ఉన్నత చదువులు చదవి అభివృద్ధి సాధిస్తేనే బంగారు తెలంగాణ సాధ్యమవుతుందన్నారు. మహిళ చదువుతోనే సమాజం బాగుపడుతుందనే విషయాన్ని ప్రతీ ఒక్కరూ గ్రహించాలన్నారు. పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. పుట్టిన బిడ్డ క్షేమంగా ఉండాలని కేసీఆర్ కిట్, మగ పిల్లవాడు పుడితే రూ. 12వేలు, ఆడ పిల్ల పుడితే రూ. 13వేలు, పేద మహిళలకు కల్యాణ లక్ష్మి పథకం ద్వారా రూ. 75వేలను ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలోని ఒక్క ఆడపడుచు కూడ బిందె పట్టుకుని బయటకు పోకుండా ప్రతీఇంటికి తాగునీరు అందించాలనే లక్ష్యంతో మిషన్ భగీరథ పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. మహిళలను అన్ని రంగాలలో రాణించేలా ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. సావిత్రీబాయి పూలే స్ఫూర్తితో మహిళలు అన్ని రంగాలలో రాణించాలని కోరారు. స్టెప్ సంస్థ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలను రానున్న రోజుల్లో మరిన్ని నిర్వహించాలని సూచించారు. స్టెప్ ఆధ్వర్యంలో మహిళలకు 2నెలల పాటు టైలరింగ్, కాల్‌సెంటర్, రీటైల్, హోటల్ మెనేజ్‌మెంట్ వంటి వాటిపై శిక్షణ ఇచ్చినట్లు స్టెప్ డైరెక్టర్ రాంచందర్ తెలిపారు. అనంతరం ఎంప్లాయిమెంట్ ప్రమోషన్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన మహిళలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి అందె బాబయ్య, మున్సిపల్ కమిషనర్ శరత్‌చంద్ర, నాయకులు ఎంఎస్ నటరాజ్, కందివనం సూర్యప్రకాష్, చింటూ, జూపల్లి శంకర్, సురేందర్, పాండురంగం తదితరులు పాల్గొన్నారు.

'మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేయాలి'



వీవోఏల సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఎం శోభ

కులకచర్ల : మహిళా సంఘాల బలోపేతానికి వీవోఏలు కృషి చేయాలని కులకచర్ల ఏపీఎం శోభ అన్నారు. బుధవారం కులకచర్ల మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహిళా సంఘాలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగేయాలంటే వారికి ఆదాయాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. దీనికిగాను ముందుగా గ్రామాల్లో స్వయం సహాయక సంఘాలతో ప్రతి నెల సమావేశాలు నిర్వహించి, పుస్తక నిర్వహణ చేసుకునే విధంగా చూడాలని అన్నారు. దీనికి సీసీలు, వీవోఏలు గ్రామస్థాయిలో పూర్తి బాధ్యత తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీసీలు, వివిధ గ్రామాల వీవోఏలు పాల్గొన్నారు.

శబరికి బయలుదేరిన అయ్యప్ప స్వాములు

పూడూరు : మండల పరిధిలోని వికారాబాద్– మన్నెగూడ రోడ్డు మార్గంలో ఉన్న శ్రీ హనుమాన్ దేవాలయంలో బుధవారం అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. 30మంది స్వాములు 40రోజుల దీక్షలో భాగంగా స్వామివారి సన్నిదికి చేరేందుకు ఇరుముళ్లు కట్టుకొని శబరికి బయలుదేరారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు హనుమాన్ దేవాలయం వద్ద గురుస్వాములచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా గ్రామాల భక్తులు అయ్యప్పస్వాముల పాదాలను నమస్కరిస్తూ పూజలు చేశారు. అనంతరం దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

షాపింగ్ కాంప్లెక్స్‌ను అందుబాటులోకి తీసుకురావాలి

దోమ : దోమ మండల కేంద్రంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 1991లో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌కు మరమ్మతులు నిర్వహించి అందుబాటులోకి తీసుకురావాలని దోమ మండలానికి చెందిన ఎస్సీ నిరుద్యోగ యువకులు సంబంధిత కార్పొరేషన్ అధికారులకు విన్నవిస్తున్నారు. ఎస్సీ యువతకు ఉపాధి నిమిత్తం 1991లో రెండు లక్షల రూపాయల నిధులతో ఐదు షెట్టర్లను ప్రారంభించగా కాంప్లెక్స్ కొన్నిరోజులపాటు ఎస్సీ యువకులు పలు దుకాణాలు నిర్వహించి వదిలేశారు. కాంప్లెక్స్‌లో కరెంటు, తాగునీరు లేకపోవడంతో కాంప్లెక్స్‌ను వాడుకోకుండా వదిలేయడంతో ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుంది. తగిన వసతులు కల్పిస్తే మండల కార్యాలయాలకు అందుబాటులో ఉన్నందున నిరుద్యోగ యువకులు దుకాణాలను అద్దెకు తీసుకునే వీలుంది.



పాఠశాలల అభివృద్ధిలో విద్యాకమిటీలు కీలకం



శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న ఎంపీడీవో నాగచైతన్య

దోమ : పాఠశాలల పనితీరు మెరుగు పరిచే విధంగా విద్యాకమిటీలు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని దోమ ఎంపీడీవో నాగచైతన్య అన్నారు. బుధవారం మండలంలోని విద్యా వనరుల కేంద్రంలో మండల పరిధిలోని పాఠశాలల యాజమాన్య కమిటీల శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తే అందరికీ ఉచిత విద్య అందుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్చే విధంగా యాజమాన్య కమిటీలు చర్యలు తీసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం, గుడ్లు, పాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీపీ వెంకటయ్య, ఎంఈవో హరిశ్చందర్ ప్రధానోపాధ్యాయులు హరిలాల్, ఆర్‌పీ మాధవరెడ్డి, మండల పరిధిలోని విద్యాకమిటీ చైర్మన్‌లు సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని విలీనం చేయొద్దు

కులకచర్ల : చౌడాపూర్ గ్రామంలో ఉన్న రెండో అంగన్‌వీడీ కేంద్రాన్ని మొదటి అంగన్‌వాడీ కేంద్రంలో విలీనం చేయడాన్ని నిలిపివేయాలని గ్రామానికి చెందిన పలువురు నాయకులు ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. రెండో అగన్‌వాడీ కేంద్రాన్ని విలీనం చేయడం వల్ల గ్రామస్తులకు అన్యాయం జరుగుతున్నదని విలీనాన్ని ఆపివేయాలని కోరారు. కార్యక్రమంలో చౌడాపూర్ గ్రామానికి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

బొంరాస్‌పేట : తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో ఇద్దరు ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. స్థానిక ఎంఆర్‌సీ కార్యాలయంలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి ఎంఈఓ రాంరెడ్డి, ఉపాధ్యాయులు నివాళులర్పించారు. ఉపాధ్యాయులు అలివేలు(తుంకిమెట్ల), ఇందిరమ్మ(ఎన్నెమీదితండా)లను పూలమాలలతో ఎంఈఓ, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు.

పట్టణాన్ని సుందరంగా ఉంచుకోవాలి

- అన్ని వార్డులను శుభ్రపర్చుకోవాలి
- మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ

వికారాబాద్ టౌన్ : వికారాబాద్‌ను సుందరంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ అన్నారు. బుధవారం పట్టణంలోని 12, 21 వార్డుల్లో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్తను ఎక్కడపడితే అక్కడ పారవేసి పరిసరాలను అపరిశుభ్రం చేయకూడదని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో మహిళలదే పై చేయి ఉంటుందన్నారు. తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ చెత్త బండి తమ ఇండ్ల ముందుకు వచ్చినప్పుడు అందించాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంపై అవగాహన కల్పించడం కోసం ప్రతి వార్డు మున్సిపల్ సిబ్బంది తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. మున్సిపల్ అధికారులు సూచించిన సూచనలను ప్రజలు పాటిస్తే పరిసరాలు నిత్యం పరిశుభ్రంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణరెడ్డి, శివారెడ్డిపేట పీఏసీఎస్ చైర్మన్ కిషన్‌నాయక్, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


ప్రజలకు స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ అధికారులు


పరిసరాలను పరిశీలిస్తున్న సత్యనారాయణ

నేడు మున్సిపల్‌కి కేంద్రం క్వాలిటీ కంట్రోల్ బృందం రాక

వికారాబాద్ టౌన్ : వికారాబాద్ మున్సిపాలిటీకి కేంద్రం క్వాలిటీ కంట్రోల్ బృందం సభ్యులు నేడు రానున్నట్లు మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్వాలిటీ కంట్రోల్ బృందం 'స్వచ్ఛ సర్వేక్షణ్' డాక్యూమెంట్ల పరిశీలన కోసం రావడం జరుగుతుందన్నారు. కొన్ని రోజులుగా పట్టణంలో 'స్వచ్ఛ సర్వేక్షణ్' సభ్యులు పని చేయడం జరుగుతుందని, వారి పని తీరు ఏ విధంగా ఉందనే తీరును పరిశీలించడం కోసం బృందం రావడం జరుగుతుందన్నారు.

రూపే కార్డులను వినియోగించాలి

నవాబుపేట : రూపే కార్డులను సంఘ సభ్యులు వినియోగించాలని సహకార సంఘం చైర్మన్ ఎల్.ప్రముఖ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సంఘ కార్యాలయంలో రూపే కార్డుల వినియోగంపై సభ్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూపే కార్డులు కూడా మిగతా ఏటీఎం కార్డులతో సమనంగా పని చేస్తుందని అన్నారు. కార్డులను పొందిన సభ్యులు కార్డుల ద్వారానే లావాదేవీలు జరపాలన్నారు. సహకార బ్యాంకులో ఖాతా ఉన్న ప్రతి ఖాతాదారునికి రూపే కార్డులను అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఏజీఎం సతీష్‌రెడ్డి, మేనేజర్ శిరీష, సీఈవో పర్మారెడ్డి, డైరెక్టర్లు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సహకార సంఘం చైర్మన్ ప్రముఖ

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

వికారాబాద్ టౌన్ : పట్టణంలో సీసీ కెమెరాలు అధికంగా ఉన్నట్లైతే ఎలాంటి దొంగతనాలు జరుగకుండా అవకాశం ఉంటుందని డీఎస్పీ శిరీష అన్నారు. బుధవారం 'నేను సైతం' కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ పోలీస్ స్టేషన్‌లో పట్టణ వ్యాపారస్తులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ దొంగతనాలకు పాల్పడకుండా ఉండేందుకు సీసీ కెమెరాలు ఎక్కువగా పట్టణంలో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు వ్యాపారులు సహకరించాలన్నారు. అన్ని దుకాణాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సీసీకెమెరాలు ఉంటే ఎవరైనా చోరీకి పాల్పడితే కెమెరాల్లో అట్టే బందీలై దొరిక పోయేందుకు వీలుంటుందన్నారు. దీంతో వ్యాపారులు స్పందించి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు డబ్బులను డొనేట్ చేయడం జరిగిందన్నారు. 'నేను సైతం' కార్యక్రమానికి స్పందించి ఇంత పెద్ద ఎత్తున వ్యాపారులు ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో సీఐ మాగంటి వెంకట్‌రామయ్య, ఎస్సై సురేశ్, పట్టణ వ్యాపాస్తులు పాల్గొన్నారు.


డీఎస్పీ శిరీషకు సీసీ కెమెరాల ఏర్పాటు కోసం డబ్బులను డొనేట్ చేస్తున్న క్లాత్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు

పరిశీలన


మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహారి నిర్మాణానికి, గ్రంథాలయ ఏర్పాటుకు కావాల్సిన నిధులను ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మంజూరు చేయించిన నేపథ్యంలో బుధవారం సంబంధిత అధికారులతో కలిసి ఆయన స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, సంబంధిత అధికారులు, నాయకులు పాల్గొన్నారు. - నవాబుపేట

మాదిగ ఉపకులాల

వృత్తులకు పింఛన్ ఇవ్వాలి

వికారాబాద్ రూరల్ : మాదిగ ఉపకులాల జీవన వృత్తి చెప్పు, డప్పు కళకారులకు నెలకు రూ.2వేలు పింఛన్ సదుపాయం కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సంజీవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నయ్య అన్నారు. బుధవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏవో శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్న ప్రభుత్వాలు మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతనిధి శేఖర్, సభ్యులు పాల్గొన్నారు.


ఏవో శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

విద్యార్థినికి నగదు ప్రోత్సాహం

బొంరాస్‌పేట : ఇటీవల గణిత దినోత్సవం సందర్భంగా మండల, డివిజన్ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో రేగడిమైలారం ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని నీలకు ఉపాధ్యాయురాలు అనితాబాయి బుధవారం రూ.500లు నగదు అందించి ప్రోత్సహించారు. బాలికను ప్రోత్సహించిన అనితాబాయిని హెచ్‌ఎం వెంకటేశ్, ఉపాధ్యాయులు అభినందించారు.

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ఉదర లేదా ఛాతి సంబంధ సమస్యలు ఉండే అవకాశముంది. మీ కుటుంబసభ్యుల లేదా బంధువుల ఆరోగ్యం కూడా మీ ఆందోళనకు కారణమవుతుంది. నీరు, ఆహారం విషయంలోజాగ్రత్త అవసరం. మీ శత్రువుల విషయంలో కూడా జాగ్రత్త అవసరం.

వృషభం : ఆర్థికంగా చాలా అనుకూలంచే దినం. రావలసిన బకాయిలు రావటమే కాకుండా మీరు తీర్చవలసిన బాకీలు కూడా తీర్చగలుగుతారు. అనుకొని డబ్బు కానీ, చేపట్టిన పనిలో విజయం కానీ వరిస్తుంది. ఉద్యోగ విషయంలో శుభవార్త వింటారు. మిత్రులతో కలిసి విహారయాత్రకు వెళ్తారు.

మిథునం : చేపట్టిన పనులు వాయిదా పడటం కానీ, అనుకోని అడ్డంకులు రావటం కానీ జరగవచ్చు. ఇది కేవలం తాత్కాలికమే కాబట్టి పట్టువదలక ప్రయత్నించండి. విజయం మీ స్వంత మవుతుంది. పని ఒత్తిడి కారణంగా స్వల్ప అనారోగ్యానికి, మానసిక ఒత్తిడికి గురయ్యే అవకాశముంటుంది. తగిన విశ్రాంతి తీసుకోవటం మంచిది. వ్యాపార లావాదేవీలకు అనుకూలం కాదు.

కర్కాటకం : దూరప్రదేశంనుంచిఒకశుభవార్తవింటారు. మీరు చేసిన పనికి మంచి గుర్తింపు లభిస్తుంది. పైఅధికారుల నుంచి ప్రశంసలు అందుకుంటారు. ప్రయాణంచేసే అవకాశ ముంటుంది. బంధువులనుకలుసుకుంటారు. ఏ నిర్ణయమైనా ఆలోచించి తీసుకోవడం మంచిది.

సింహం : ఆరోగ్యంవిషయంలో శ్రద్ధ అవసరం. నేత్ర సంబంధమైన సమస్యలుకానీ, ఎలర్జీబారిన కానీపడే అవకాశముంటుంది మానసికంగా ఏదో తెలియని ఒత్తిడిని ఫీల్‌అవు తారు. కుటుంబ సభ్యుల కోసం డబ్బు ఖర్చు చేస్తారు.

కన్య : ఈరోజుమీకుఆనందంగా, లాభదాయకంగాఉంటుంది. అనుకోని మిత్రులనుకలవటం, వారితో రోజును ఆనందంగా గడపటం చేస్తారు. అలాగే మీకుటుంబసభ్యులనుకలుసుకుంటారు. ఆర్థికంగా లాభిస్తుంది. పెట్టుబడులనుంచిఅనుకోనిలాభంవస్తుంది.

తుల: ఈరోజు వృత్తిపరంగా అనుకూలంగాఉంటుంది. మీ కోరిక నెరవేరటం, లక్ష్యానికి చేరువవటం జరుగుతుంది. వాయిదా పడుతున్నపనులుపూర్తవుతాయి. ఉద్యోగ విషయంలో విదేశీ యానానికి సంబంధించిశుభవార్తవింటారు. మీప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. మానసికంగా ఉత్సాహంగా ఉంటారు.

వృశ్చికం: ప్రయాణంచేసేఅవకాశంఅధికంగాఉంటుంది. ఆరోగ్య విషయంలో జాగ్రత్తఅవసరం. ఉదర, ఛాతిసంబంధ అనారోగ్యాల వలన ఇబ్బందిపడే అవకాశముంటుంది. నిద్రలేమి కారణంగా రోజంతాఏదో తెలియని అసౌకర్యంగాఉంటుంది. మి త్రులతో కలిసి ఆధ్యాత్మికక్షేత్ర దర్శనంచేసే అవకాశముంటుంది.

ధనుస్సు: మీసహోద్యోగులతో, పైఅధికారులతో కొంత సామరస్యపూర్వకంగాప్రవర్తించటం మంచిది. అనుకోని ఆవేశం కారణంగా వారితో గొడవ జరిగే అవకాశముంటుంది. ప్రయాణంలో అనవసరమైన చిక్కుల్లోఇరుక్కునే అవకాశముంటుంది. బంధువులతో మాట కారణంగా సమస్య వచ్చే అవకాశముంటుంది.

మకరం: వైవాహిక జీవితంలో అనుకూల మార్పులు చోటు చేసుకుంటాయి. మీ జీవిత భాగస్వామితో ఉన్న సమస్యలు తొలగి పోతాయి. ఉద్యోగంలోఉన్నతికాని, అనుకూల మార్పు కాని చోటు చేసుకుంటుంది. వ్యాపార వ్యవహారాల్లో అనుకూల ఫలి తాలు ఏర్పడతాయి. భాగస్వామ్య వ్యాపారం ప్రారంభిస్తారు. ఆర్థికస్థితి మెరుగవుతుంది. చర్చలకు, కమ్యునికేషన్‌కు అనుకూల దినం.

కుంభం : వృత్తివిషయంలో అనుకూల మార్పులు చోటు చేసుకుంటాయి. పదోన్నతి కొరకు లేదా నూతన ఉద్యోగం కొరకు ప్రయత్నిస్తున్న వారికి అనుకూల ఫలితాలుఉంటాయి. ఆర్థికస్థితి మెరుగ వుతుంది. చేపట్టిన పనులు పూర్తిచేస్తారు.

మీనం: ఆర్థికంగాకొంతసామాన్యంగాఉంటుంది. మీ ఆలోచనలు, సృజనాత్మతకతకు గుర్తిపులభిస్తుంది. మీసంతానంకు సంబంధించి ముఖ్యమైన పనులు పూర్తి చేయగలుగుతారు. మీ జీవిత భాగ స్వామికి వృత్తిలో ప్రమోషను లేదా అనుకూల మార్పు చోటు చేసుకుంటుంది. ఇతరులతో వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

నిరంతర కరెంటు .. ఆనందంలో రైతులు



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న టీఆర్ఎస్ నాయకుడు మహేశ్‌రెడ్డి, రైతులు



కులకచర్లలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

పరిగి, నమస్తే తెలంగాణ : సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి అని టీఆర్ఎస్ నాయకుడు కొప్పుల మహేశ్‌రెడ్డి పేర్కొన్నారు. వ్యవసాయానికి 24 గంటలపాటు ఉచితంగా కరెంటు సరఫరాను అందించడాన్ని హర్షిస్తూ బుధవారం పరిగిలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి మహేశ్‌రెడ్డి, రైతులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మహేష్‌రెడ్డి మాట్లాడుతూ రైతాంగం సంక్షేమానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. వ్యవసాయాన్ని పండుగ చేయాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ వ్యవసాయానికి 24 గంటలు కరెంటు సరఫరాను ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, పీఏసీఎస్ చైర్మన్ కొప్పుల శ్యాంసుందర్‌రెడ్డి, మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్‌రెడ్డి, నార్మాక్స్ డైరెక్టర్‌లు రాంరెడ్డి, నారాయణరెడ్డి, టీఆర్ఎస్ నాయకులు అశోక్‌వర్ధన్‌రెడ్డి, అష్రఫ్,రవికుమార్, జాఫర్, హరికృష్ణ, మౌలానా, ముకుంద శేఖర్, అశోక్, హాజీ అమీరొద్దీన్, రాజు, అనూష తదితరులు పాల్గొన్నారు.

కులకచర్ల

రైతులకు 24 గంటల పాటు విద్యుత్‌ను సరఫరా చేయడం అభినందనీయమని కులకచర్ల ఎంపీపీ అరుణ, మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కులకచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల పాంబండ రామలింగేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన అనంతరం 24 గంటల విద్యుత్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతుల అభివృద్ధికి శ్రీకారం చుట్టిందని అన్నారు. రైతులు మూడు పంటలు సక్రమంగా పండించేందుకు అవకాశమేర్పడిందని అన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు రాజప్ప, నాగరాజు, రాములు,పులి రాములు, సాయన్న, దేవాలయ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, సర్పంచ్‌లు రామలింగం, నర్సింహులు పాల్గొన్నారు.

ప్రతి ఉపాధిహామీ పనికి జియోట్యాగ్ వేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ డీఆర్డీవో విజయలక్ష్మి

వికారాబాద్ రూరల్: ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులన్నింటికీ జియోట్యాగ్ వేయడం ఈ నెల చివరి వరకు పూర్తి చేయాలని ఆదనపు డీఆర్డీవో విజయలక్ష్మి అన్నారు. బుధవారం పట్టణంలోని స్త్రీశక్తి భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ.. గతంలో, ప్రస్తుతం జరిగిన ఉపాధి పనులన్నింటికీ జియోట్యాగ్ ఎంత వరకు పూర్తి చేశారని, ఈనెల చివరి వరకు వంద శాతం పూర్తి చేయాలని ఆమె తెలిపారు. మండలంలో నిర్మిస్తున్న మరుగుదొడ్ల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో ఫొటోలతో పాటు పొందుపర్చాలన్నారు. లబ్ధిదారులు నిర్మించుకున్న మరుగుదొడ్లను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే ఆన్‌లైన్ ద్వారా పంపించాలన్నారు. ప్రస్తుతం ఉపాధి హామీ పనుల జియోట్యాగ్ 60 శాతం పూర్తైందని, నెల చివరి వరకు 100 శాతం పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో మరుగుదొడ్లు ఏ దశలో ఉన్నాయో ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సత్తయ్య, ఏపీవో సూధాకర్, ఈసీ జ్యోతి, టీఏలు, ఫీల్డ్‌అసిస్టెంట్లు పాల్గొన్నారు.